జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 89 విశాఖపట్నం | మంగళవారం 14 డిసెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00

## తన కలల ప్రాజెక్టు కాశీ విశ్వనాథ్ ...

# కారిడార్‌ను ప్రారంభించిన మోడీ

## కార్మికులపై ప్రధాని పూల వర్షం..



కాశీ ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోడీ తన కలల ప్రాజెక్టు.. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను సోమవారం ప్రారంభించారు. మంత్రోచ్చారణలతో ఆలయంలో ప్రార్థనలు చేసిన మోడీ, ఆలయ నిర్మాణంలో పాల్గొన్న కార్మికులతో కలిసి భోజనం చేశారు. ప్రాజెక్టులో పనిచేస్తున్న కూలీలను పూలవర్షం కురిపించి సన్మానించి వారితో మెట్లపై కూర్చొని కలిసి ఫొటోలు దిగారు. అనంతరం ప్రధాని మోడీ ఇక్కడ మత పెద్దలతో సంభాషించారు. మధ్యాహ్నం 1.37 నుంచి 1.57 గంటల వరకు 20 నిమిషాల పాటు రేవతీ నక్షత్రం శుభ ముహూర్తంలో కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను ప్రధాని ప్రారంభించారు. బాబా విశ్వనాథ్‌కు నమస్కారం చేస్తూ మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మోడీ తన ప్రసంగంలో ఏమన్నారంటే.. ''నా ప్రియమైన కాశీ నివాసులు, దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు ఈ సందర్భాన్ని చూస్తున్నారు. మనం బాబా విశ్వనాథుని పాదాల చెంతనే పుట్టాము. అన్నపూర్ణ తల్లి పాదాలను పదే పదే పూజిస్తారు. ప్రస్తుతం నేను బాబా, కొత్వాల్ నగరంతో పాటు కాలభైరవ్జీని దర్శనం చేసుకుని వస్తున్నాను. దేశప్రజలకు ఆయన దీవెనలు తెస్తున్నాను. కాశీలో ఏదైనా ప్రత్యేకత ఉంటే, ఏదైనా కొత్తది ఉంటే, ముందుగా వారిని అడగాలి. నేను కూడా కాశీలోని కొత్వాల్ పాదాలకు నమస్కరిస్తాను.'' అంటూ భోజ్‌పురిలో ప్రధాని మాట్లాడారు.'గ్రంధాలలో ఏ శుభకార్యం జరిగినా (మిగతా 2లో..)

# ఆరోగ్యశ్రీ సేవలకు ప్రత్యేక యాప్: జగన్

## వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి:వీలైనంత త్వరగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని జనవరిలోగా నిర్దేశించిన వయస్సుల వారందరికీ డబుల్ డోస్‌లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాక్సినేషన్‌ను త్వరగా పూర్తి చేయడమే కోవిడ్ నివారణకు పరిష్కారమని సీఎం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఎయిర్‌పోర్టుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఒమిక్రాన్ నేపథ్యంలో ఆంక్షలు విధించామన్నారు. మరో వారం రోజుల్లో జీన్ సీక్వెన్సింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫీవర్ సర్వే కంటిన్యూ చేస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఈనెలాఖరు నాటికి 144 పీఎస్‌ఏ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

# రాజ్యసభలో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య వాగ్వాదం



న్యూఢిల్లీ: రాజ్యసభలో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సభ జరుగుతున్న సమయంలో జడ్జిల జీతాలు, ఉద్యోగ విధుల బిల్లుపై ఎంపీ కనకమేడల మాట్లాడారు. అంతేకాదు ఏపీలో రాజకీయ అరాచకం నెలకొందని, పోలీసులు రాజకీయ బాస్‌లకు తలొగ్గి చట్ట వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని కనకమేడల సభకు తెలిపారు. ఏపీ ప్రభుత్వం చట్ట వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నందునే కోర్టులు జోక్యం చేసుకుంటున్నాయని, ఏపీలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని కనకమేడల అన్నారు. దీంతో కనకమేడల ప్రసంగాన్ని ఎంపీలు మోపిదేవి, అయోధ్య రామిరెడ్డి అడ్డుకున్నారు. ఏపీకి వ్యతిరేకంగా ఎంపీ కనకమేడల చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని వైసీపీ ఎంపీలు పట్టుబట్టారు. ఈ ఘటనతో సభ కొంతసేపు దద్దరిల్లింది.



## పీఆర్సీపై 72 గంటల్లో..

## జగన్ నిర్ణయం: సీఎస్ సమీర్ శర్మ

అమరావతి: సీఎం జగన్‌తో సీఎస్ సమీర్ శర్మ భేటీ అయ్యారు. సీఎంకు పీఆర్సీ నివేదికను ఆయన అందజేశారు. ఈ భేటీ అనంతరం సమీర్‌శర్మ మీడియాతో మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పెడతామన్నారు. ఉద్యోగ సంఘాలకు కూడా నివేదిక పంపిస్తామని, సీఎం జగన్‌కూ పీఆర్సీపై నివేదిక ఇచ్చామని చెప్పారు. 72 గంటల్లో సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటారని, ఈ పీఆర్సీ అమలుతో ప్రభుత్వంపై రూ. 10 వేల కోట్ల భారం పడుతుందన్నారు. 27 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని కమిటీ సూచించినట్లు తెలిపారు. పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై సీఎంకు 11 ప్రతిపాదనలు ఇచ్చామని, 2018 నుంచి పీఆర్సీ అమలవుతున్నట్లు సీఎస్ సమీర్ శర్మ పేర్కొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం.. బాలింత మృతి

ఏలూరు : పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని శ్రీనివాస ఆసుపత్రిలో మెడిచర్ల జ్యోతి అనే బాలింత మృతి చెందింది. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో జ్యోతి మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. యలమంచిలి మండలం వడ్డీలంకకు చెందిన జ్యోతి రెండో కాన్పు నిమిత్తం ఆసుపత్రిలో చేరింది. సిజేరియన్‌తో మగ బిడ్డకు జన్మనిచ్చింది. జ్యోతికి అధిక రక్తస్రావం అవుతున్నప్పటికీ వైద్యురాలు పట్టించుకోలేదని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి వద్ద జ్యోతి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు.

## ఆ కేసులు ఎత్తివేయండి..

## జగన్‌కు లోకేశ్ లేఖ

అమరావతి: సీఎం జగన్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ లేఖ రాశారు. బిల్లులు చెల్లించాలని పోరాడుతున్న విజయనగరం చెరకు రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శనమని ఆయన లేఖలో పేర్కొన్నారు. రైతులకు నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. (మిగతా 2లో..)

# 21 ఏళ్ల తర్వాత భారత్‌కు అందాల కిరీటం

### మిస్ యూనివర్స్ 2021గా భారతీయ యువతి సంధు..



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : మిస్ యూనివర్స్ 2021 కిరీటాన్ని భారతీయ యువతి హర్నాజ్ కౌర్ సంధు గెలుపొందారు. దీంతో 21 ఏళ్ల తర్వాత మిస్ యూనివర్స్ కిరీటం గెలుపొందిన భారతీయురాలిగా సంధు రికార్డు నెలకొల్పారు. చివరిసారిగా లారా దత్తా 2000లో మిస్ యూనివర్స్ టైటిల్‌ను గెలుపొందింది. ఇజ్రాయేల్‌లోని (మిగతా 2లో..)

# సీబీఐపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం




అమరావతి: సీబీఐపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో న్యాయమూర్తులను దూషించిన కేసులో జనవరి 25లోపు పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విదేశాల్లో కూర్చొని మన దేశంలో ఉన్న న్యాయవ్యవస్థను విమర్శించడంపై హైకోర్టు సీరియస్ అయింది. మన వ్యవస్థల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని సీజే ధర్మాసనం వ్యాఖ్యానించింది. పంచ్ ప్రభాకర్‌కు విదేశీ పౌరసత్వం ఉందని సీబీఐ పేర్కొనడం పట్ల హైకోర్టు తరపు న్యాయవాది అశ్వినీ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన బంధువులు ఎవరూ, ఆయన ఆస్తులు గురించి సీబీఐ ఎందుకు పట్టించుకోవడం లేదని అశ్వినీ కుమార్ ప్రశ్నించారు. నిందితుల పరస్పర అప్పగింతలో భాగంగా సీబీఐ ఎందుకు పనిచేయలేకపోతుందని ప్రశ్నించారు. (మిగతా 2లో..)





## నాలి బాలాజీ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 13: శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుపుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు నాలి బాలాజీ యాదవ్ గారి జన్మదినోత్సవం సందర్భంగా కరుణాపీఠములో వున్నా వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 2 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గారావు గారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమంలోవున్నా వృద్ధులకు గుడివాడ లో వున్నా సేవా సంస్థలు వారికి ధన రూపేనాగాని, వస్తు రూపేణా గాని ఆహార పదార్ధాలు మరియు వారికి మెడికల్ పరంగా ట్యాబ్లెట్లను ఇచ్చి వారిని ఆదుకోవాలనిఆయన కోరారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా దే మోహన్ బాబు, రాష్ట్ర యాదవ సంఘం మహిళా కార్యదర్శి కుంభం నాగమణి, ఆదరణ సేవా సంస్థ అధ్యక్షులు బోనం గోపిక, మాజీ కౌన్సిలర్ గొర్రెల పాండురంగారావు,మిగడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆచరణీయం: ఫాదర్ గంటా ప్రవీణ్

### ఆర్‌సిఎంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



గుడివాడ : ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆచరణీయమని, ఆయన చూపిన ప్రేమ, సేవ మార్గాలలో పయనిస్తే విశ్వవ్యాప్తంగా శాంతిసమాధానాలు కలుగుతాయని మౌంట్‌కార్మెల్ చర్చి ఫాదర్ గంటా ప్రవీణ్ అన్నారు. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్‌కార్మెల్ ఆర్.సి.యం దేవాలయం సమీపంలోని ఫాదర్ బియాంకి ఆడిటోరియంలో ఆదివారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను చర్చి ఫాదర్ గంటా ప్రవీణ్, సహాయ గురువు బండి కిరణ్‌లు పాల్గొని మాట్లాడుతూ నేడు సమాజంలో బాంధవ్యాలకు విలువలు లేకపోవటమే కాకుండా ఒకరికి ఒకరు మధ్య ఐక్యత కొరవడిందని, వారి మధ్య ఐక్యతను పెంపొందించేందుకు సెమీ క్రిస్మస్ వేడుకలు దోహదపడతాయన్నారు. ప్రభువు జననాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరూ చేసుకునే వేడుకలే సెమీ క్రిస్మస్ వేడుకలన్నారు. ఆనాటి నుండి క్రైస్తవ సంప్రదాయంగా బాలయేసు రాకడ కొరకు సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అందరికి క్రీస్తు జనన శుభాకాంక్షలను తెలియజేసారు. విచారణపరిధిలోని యువత ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యలు ఆహుతులను అలరించాయి. అనంతరం చర్చి ఆవరణలో చిన్నారులు ఏర్పాటు చేసిన క్రీస్తు జన్మ సూచికంగా తయారుచేసిన పశువుల పాకను ఫాదర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు రెబ్బ బాలరాజు, ఇంటి స్వామిదాస్, కారె శ్రీనివాసరావు, వీరబత్తిన జీవరత్నం, ఉపదేశకులు క్రీస్తురాజు, సబాస్టీన్, భాస్కర్, కిరణ్, యూత్ సభ్యులు వంశీ, శ్రీవాణి, విచారణ పరిధిలోని సిస్టర్స్, విశ్వాసులు, చిన్నారులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరం అందించే పార్కులతో పరిపూర్ణ అరోగ్యం: వైసీపీ రాష్ట్ర నాయకలు దుక్కిపాటి



గుడివాడ : నేటి యాంత్రిక జీవతంలో ఆరోగ్యం లేక ఎంతో మంది అనేక ఇబ్బందులకు పడుతున్నరని అందుకే మంత్రి కొడాలి నాని చొరవతో పేద వర్గలు ఆహ్లాదకరంగా ఉండాలనే ఉ దేశంతో రూ.86లక్షలతో అన్ని వసుతులతో పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. సోమవారం స్థానిక మందపాడు కాలనీలో 56 సెంట్లు రిజ్వర్ భూమిలో ఏపి గ్రీనింగ్ కార్పొరేషన్ ద్వార పార్కు, ఓపెన్ జీమ్, వాకింగ్ ట్రాక్, గ్రీనరితో పార్కు ఏర్పాటుకు దుక్కిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బడుగు బలహిన వర్గల ఉండే ప్రాంతంలో పార్కులు ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్, అసిసెంట్ కమిషనర్ రంగారావు, వైసీపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వారు నాయకులు కొలుసు నరేంద్ర, గుమ్మడి నాగేంద్ర, ఈదా వేణు, 2వార్డుల సచివాలయం సిబ్బంది, వాలంట్రీలు, మెప్మా సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉర్దూ భాష అభివృద్ధికి కృషి చేయాలి: డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ నజ్మా ఖాతూన్



పొన్నూరు, డిసెంబర్14 (ప్రజా పాలన ప్రతినిధి) ఉర్దూ భాషాభివృద్ధి లో ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని బాపట్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ రేంజ్ నజ్మా ఖాతున్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మాచవరం ఎం పి పి స్కూల్ ను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తల్లిదండ్రులతో ఉర్దూ భాష పట్ల అవగాహన పెంపొందించే విధంగా అధ్యాపకులు కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయు లు ఉర్దూ పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్ధమయ్యే విధంగా చక్కని బోధనతో భాష అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూభాష ఉపాధ్యాయురాలు ఖైరున్నిసా, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు టెక్నాలజీని వినియోగించాలి



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి : వ్యక్తిగత పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్టపర్చడం, రోగాలు ప్రబలకుండా నివారణకు ప్రభుత్వం ప్రథమ కర్తవ్యంగా భావించాలి. మనుషులకు సుఖవిరోచనం లేదా ఏదైనా సరిపడనినూనెవాడినపదార్ధాలు తిన్నప్పుడు విరేచనాలు, లేదా ప్రయాణ సమయాల్లో విరేచనాలు సహజం. చాలానగరాల్లోమార్కెట్టుకు కాయగూరలు, పండ్లు, నిత్యావసర సరుకులు గ్రామీణ ప్రాంతాల నుండి లేక సుదూర ప్రాంతాల నుంచి లారీలు, ట్రక్కులుడ్రైవర్లు, హమాలీలు, రైతులకు ఎక్కడ మరుగుదొడ్లు ఉండవు. మరుగుదొడ్లు లేక మార్కెట్టుసమీప ప్రాంతాల్లోమలమూత్రవిసర్జన షాపులముందు, నివాస ప్రాంతాల్లో , సెల్లార్లు, మిద్దెల పైనఎక్కడ పడితే అక్కడ దుర్గంధ పూరితమై ఉంటుంది. ఇక పబ్లిక్ టాయిలెట్స్ ఉన్న నిర్వహణ లేక భయంకరంగా ఉంటుంది. లోపలికి వెళితే నరకంలో ఉన్నట్టుంటుంది, బీడీ సిగరెట్ పీకలు, పాన్ బిడాల, గుట్కా లు గోడలపైన, నేలపై ఉమ్మివేయడం సర్వసాధారణ విషయం, గండ్ర చీమలు మట్టి తోడడడం, చిలుము పట్టిన బకెట్లు, కింద పడేసిన ముగ్గులు, గొళ్ళాలు లేని రేకు తలుపులు సర్వసాధారణం. ఇక్కడ పబ్లిక్ టాయిలెట్ ఉందని బోర్డు పెట్టనవసరం లేకుండా ఫర్లాంగ్ దూరం వరకు దుర్గంధం వెదజల్లుతుంటుంది. పెద్దషాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు లాడ్జిలుబయట వారికి అనుమతి ఉండదు. ఈ రోత భరించలేక పురుషులు చాల మంది గుట్టు చప్పుడు కాకుండా పబ్లిక్ స్థలాలలో మరుగు చూసుకొని పని కానిస్తున్నారు , గత్యంతరం లేక చాటు దొరికితే చాలు కళ్లు మూసుకొని గబ్బుపట్టిస్తున్నారు. ఇక మహిళల సంగతి ఆ దేవుడికెరుక, ఆ సమయంలో మహిళలు సిగ్గుతో తలవంచుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. నగరలలోని వ్యాపార, వాణిజ్య సముదాయాల్లోనూ చాలా వాటికి మరుగుదొడ్లు కనిపించడం లేదు. మునిసిపల్‌నిబంధనల ప్రకారం ప్రతి అంతస్తుకు సాముహిక మూత్రశాల ఉండాలి. అలా ఉంటేనే అనుమతులు ఇస్తారు. కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోకుండా అనుమతులు ఇచ్చేస్తున్నారు. రహదారుల్లో అక్కడక్కడ, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, కూరగాయల, పండ్ల, మటన్, చికెన్, చేపల మార్కెట్‌లలో పరిస్థితులు చాల అధ్వానంగా తయారయ్యాయి. స్వచ్ఛ భారత్‌లో భాగంగా చాల నగరాలు ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ సాధించినా, బహిరంగ మూత్ర విసర్జనను నివారించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దేశంలో ప్రైవేటు భాగస్వామ్యంతో లు కెఫే, ఇదం అని నాలుగైదు సంస్థలు పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ చేస్తున్న ఇప్పుడు కేవలం మూత్రశాలల నిర్వహణ కాకుండా మిగతా వ్యాపారాలు కేఫ్ లు చక్క పెడుతున్నారు. ఇక సులభ్ కాంప్లెక్స్ లు మరీ అధ్వాన్నంగా ఉంటున్నాయి. స్వచ్ఛ భారత్ సెస్ ఎందుకు వసూలు చేస్తున్నారో, నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో తెలియని పరిస్థితి, కేవలం నినాదాలకేపరిమితమై ఆచరణలో శున్యంగా వ్యవహరిస్తున్నది ప్రభుత్వం. మునిసిపల్ కమిషినర్లుతమ ఆదాయాన్ని పెంచుకోవడంలో చూపే శ్రద్ధ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనపై చూపడం లేదు. చాల నగర కమిషనర్‌లు డంపింగ్ యార్డుల నిర్వహణ, మరుగు దొడ్ల నిర్వహణ పై శ్రద్ధ వహించక నగరానికి కావాల్సిన పబ్లిక్ టాయిలెట్స్ పై చొరవ తీసుకొని నగరలలో ప్రతి వెయ్యి మందికి ఒక మరుగుదొడ్డి ఉండే విధంగాచర్యలు చేపట్టాలి.కొన్ని మరుగుదొడ్లలోనే మూత్రశాలలు నిర్మించారు. పబ్లిక్ టాయిలెట్‌లు ప్రజలు రద్దీగా ఉన్న రహదారుల్లో లేవు. స్థల లేమితో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, అక్కడక్కడ రహదారుల్లో నిర్మించారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, కార్యాలయాలు, కాలనీల్లో, ప్రధాన రహదారుల్లో మూత్రశాలలు లేక ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు. చాలపబ్లిక్ టాయిలెట్స్ దగ్గరేచెత్త కుండీలు ఏర్పాటు చేయడంతో మినీ డంపింగ్ యార్డులు తలపిస్తున్నాయి. యాసిడ్, బ్లీచింగ్ పౌడర్ ను నిత్యం వాడటం వలన దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులకు, కొన్ని సందర్భాలలోక్యాన్సర్ బారిన పడి పారిశుధ్య కార్మికులుతమ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. పరిసరాలు శుభ్రపరచడానికి పనిముట్లు లేకపోవడం, చేతులు శుభ్రంగా కడ్డుకోవడానికి సోప్ లిక్విడ్, ఫినాల్, డిటర్జెంట్ పౌడర్లు లేకపోవడం జరుగుతుంది. మూత్రవిసర్జనకు డబ్బులు వసూలు పట్టణాలలో పబ్లిక్ టాయిలెట్లు పరిమిత సంఖ్యలో ఉన్నాయి. వాటిలో చాలా మేరకు మూత్రశాలలు లేవు. పబ్లిక్ టాయిలెట్లలో మూత్రశాల ఉంటే ఉపయోగించినదుకు ఒక్కరినుంచి రూ.3 నుంచి 5 చొప్పన వసూలు చేస్తున్నారు. వాస్తవానికి మూత్రశాల ఉపయోగించినందుకు డబ్బులు తీసుకోకూడదు. కానీ పబ్లిక్ టాయిలెట్ల నిర్వహకులు అడ్డంగా బాదేస్తున్నారు. దీంతో ప్రజలు వాటిలోకి వెళ్లేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో ఎక్కడైనా ఖాళీ స్థలం, సందు దొరికితే చాలు బహిరంగం గా మూత్ర విసర్జన అనివార్యమవుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల కిందట ఆస్కీ ఆధ్వర్యంలో మూత్రశాలలపై ప్రణాళికలు రూపొందించారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఇకనైనా పాలక వర్గం పెద్దలు, అధికారులు బహిరంగ మూత్ర విసర్జన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విరివిగా మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకుకాంటాక్ట్ లెస్ టాయిలెట్స్ అలాగే పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ కు హైదరాబాద్ కు చెందిన హర్ష్ రంజన్‌గుప్తా, హెల్త్ అండ్ సేఫ్టీ ప్రొఫెషనల్ టి హబ్, టి ట్రైబ్ కు ఒక ప్రోటోటైప్ మోడల్‌ను రూపొందించారు. తక్కువ నీటి వినియోగం తోపనిచేసే ఫ్లష్ ట్యాంకులు, ఐఓటీ ఆధారంగా నిర్వహణకు వినూత్నరీతిలో శ్రీకారం చుట్టారు. ఈ ఈ మోడల్‌పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకొని పోతున్నట్లు నగర కమిషినర్ తెలిపారు. రాబోయే రోజులల్లో ఎంపిక చేసిన పట్టణాల్లోరెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సారథ్యంలో నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా చెలికాని రావు, ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఫెడరేషన్ కార్యదర్శి డాక్టర్ ఎం. సురేష్ బాబు, ఎంట్రీ స్పియర్ సి ఇ ఓ శ్రీ గణేష్ అయ్యర్ తదితరులు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

# కారిడార్‌ను ప్రారంభించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)



బనారస్‌లోని బాబాకు సకల దివ్య శక్తులు వస్తాయని చెబుతారు. ఈరోజు ఇక్కడికి వచ్చిన నాకు అదే అనుభవం ఎదురవుతోంది. ఈరోజు సోమవారం శివునికి ఇష్టమైన రోజు. విక్రమ్ సంవత్ 2078, దశమి తిథి కొత్త చరిత్రను సృష్టిస్తోంది.' అని మోడీ చెప్పారు. ఈ రోజు విశ్వనాథ్ ధామ్ అనూహ్యమైన.. అనంతమైన శక్తితో నిండి ఉంది. ఆయన వైభవం విస్తరిస్తోంది. ఆకాశాన్ని తాకడం దీని ప్రత్యేకత. ఇక్కడ చుట్టూ కోల్పోయిన అనేక పురాతన దేవాలయాలు కూడా తిరిగి స్థాపించడం జరిగింది అంటూ ప్రధాని మోడీ పేర్కొన్నారు. క్యాంపస్ 3 వేల చదరపు అడుగుల నుంచి 5 లక్షల చదరపు అడుగులకు పెరిగిందని ప్రధాని తెలిపారు. విశ్వనాథ్ ధామ్ పూర్తి చేయడంతో, స్వామిని చూడటానికి ఇక్కడ చేరుకోవడం సులభం అయింది. ఇక మన వృద్ధ తల్లిదండ్రులు పడవలో జెట్టీకి వస్తారు. జెట్టీ నుండి ఎస్కలేటర్ ఉంది. అక్కడ నుంచి గుడికి. దర్శనం కోసం గంటల తరబడి నిరీక్షించడం..ఇబ్బందులు ఇకపై ఉండవు. గతంలో ఇక్కడ ఆలయ విస్తీర్ణం కేవలం 3 వేల చదరపు అడుగులు కాగా, ఇప్పుడు దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోకి మారిందని కొత్త ఏర్పాట్ల గురించి ప్రధాని మోడీ వివరించారు.

మోడీ కూలీలకు క్రెడిట్ ఇచ్చారు..వారిపై పూల వర్షం కురిపించారు..

మోడీ కాశీ అభివృద్ధి పనులలో పాలుపంచుకున్న కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీలో ఒకే ప్రభుత్వం ఉంది, ఎవరి చేతిలో దమ్ము ఉందో వారి ప్రభుత్వం ఉంది. ఈ రోజు, ఈ గ్రాండ్ కాంప్లెక్స్ నిర్మాణంలో తమ చెమటలు పట్టించిన మా కార్మిక సోదరులు.. సోదరీమణులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని చెప్పారు. అంతేకాకుండా కరోనా యొక్క ఈ వ్యతిరేక కాలంలో కూడా, వారు పనిని ఇక్కడితో ఆపనివ్వలేదు. ఈ స్నేహితులను కలిసే అవకాశం నాకు ఇప్పుడే వచ్చింది. ఆయన ఆశీస్సులు పొందే అదృష్టం నాకు కలిగింది. మా కళాకారులు, పరిపాలనా వ్యక్తులు, కుటుంబం, ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను. నేను యూపీ ప్రభుత్వానికి.. ఆదిత్యనాథ్ జీని కూడా అభినందిస్తున్నాను అంటూ అందరినీ అభినందనలతో ముంచెత్తారు.

సుల్తానులు వస్తూ పోతూనే ఉన్నారని , కాశీ శాశ్వతమని మోడీ అన్నారు. ఎందరు సుల్తానులు వచ్చి పోయినా బనారస్ మిగిలిపోయింది. బనారస్ తన రసాన్ని వెదజల్లుతోంది. శివదేవుని ఈ నివాసం శాశ్వతమైనది మాత్రమే కాదు, దాని అందం ఎల్లప్పుడూ ప్రపంచాన్ని ఆకర్షించింది. కాశీ దివ్య స్వరూపం పురాణాలలో వివరించారు. ఈ నగరంపై దాడి జరిగింది. ఔరంగజేబు దౌర్జన్యాలు, భయాందోళనల చరిత్రే సాక్షి. మతోన్మాదంతో సంస్కృతిని అణిచివేసేందుకు ప్రయత్నించారు. ఈ కాశీ నేల ప్రపంచంలోని ఇతర ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటుంది. అంటూ కాశీ ప్రాశస్త్యాన్ని మోడీ వివరించారు.

కాశీ వీధుల్లో తిరుగాడిన ప్రధాని మోడీ

రెండు రోజుల పాటు వారణాసి పర్యటనలో ప్రధాని ఉంటారు. సోమవారం, డిసెంబర్ 13 ఉదయం పదకొండు గంటలకు కాశీకి చేరుకున్నారు. పదకొండు గంటలకు కాలభైరవ దేవాలయంలో పూజలు చేశారు. పూజల అనంతరం ఖిర్కియా ఘాట్ వరకు కాలినడకన వెళ్లారు. ఇక్కడి నుంచి పడవలో విహారయాత్రలో కూర్చున్న మోడీ లలితా ఘాట్‌కు చేరుకున్నారు. లలితా ఘాట్ నుంచి గంగాజల్ తీసుకుని కాశీ విశ్వనాథ్ ధామ్ చేరుకున్నారు. బాబాకు గంగాజలంతో అభిషేకం చేశారు.

రూ.800 కోట్లతో విశ్వనాథ ధామ్ పునరుద్ధరణ

మోడీ కలల ప్రాజెక్టు కాశీలోని విశ్వనాథ్ ధామ్ రూ.800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించారు. భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పురాతన ఆలయం అసలు రూపాన్ని కొనసాగిస్తూ, 5 లక్షల 27 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కాశీ అభివృద్ధి చేశారు.

## 21 ఏళ్ల తర్వాత భారత్‌కు అందాల కిరీటం

(మొదటి పేజీ తరువాయి)

ఇలాట్ నగరం జరిగిన 70వ మిస్ యూనివర్స్ పోటీల్లో పరాగ్వే, దక్షిణాఫ్రికా సుందరీమణుల నుంచి హర్నాజ్ తీవ్ర పోటీ ఎదుర్కొని.. చివరకు అందాల కిరీటాన్ని హర్నాజ్ సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన హర్నాజ్ సంధుకు గతేడాది మిస్ యూనివర్స్ మెక్సికో భామ అంద్రాయా మెజా కిరీటాన్ని అలంకరించారు. ఈ పోటీల్లో పర్వాగే సుందరి నాడియా ఫెర్రెరా ఫస్ట్ రన్నరప్‌గానూ, దక్షిణాఫ్రికా యువతి లలీలా స్వానే రెండో రన్నరప్‌గానూ నిలిచారు. టాప్-3 రౌండ్‌లో 'నేడు తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్న యువతులకు ఎలా ఎదుర్కోవాలో మీరు ఏ సలహా ఇస్తారు' అనే ప్రశ్నకు సంధు ఇచ్చిన సమాధానం న్యాయనిర్ణేతలను మెప్పించింది. 'నేటి యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద ఒత్తిడి.. తమను తాము నమ్మకోవడం. మీరు ప్రత్యేకమైనవారని తెలుసుకోవడం మిమ్మల్ని అందంగా చేస్తుంది. మిమ్మల్ని ఇతరులతో పోల్చుకోవడం మానేయండి.. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మరిన్ని ముఖ్యమైన విషయాల గురించి మాట్లాడుదాం.. బయటకు రండి.. మీ కోసం మాట్లాడండి.. ఎందుకంటే మీరు మీ జీవితానికి నాయకుడు.. మీరు మీ స్వంత గొంతుక.. నేను నన్ను నమ్ముకున్నాను.. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి ఉన్నాను' అని సమాధానం ఇచ్చారు. ఇక టాప్-5 పోటీల్లో 'చాలా మంది ప్రజలు వాతావరణ మార్పు ఒక బూటకమని అనుకుంటారు.. వారిని ఒప్పించడానికి మీరు ఏమి చేస్తారు' అన్న ప్రశ్నకు సంధూ సంతృప్తికరమైన సమాధానం ఇచ్చారు.

## సీబీఐపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ వేసిన అఫిడవిట్‌లో ఎటువంటి కొత్త విషయాలు లేవని, అందరికి తెలిసిన విషయాలే అందులో ఉన్నాయని అశ్వినీ కుమార్ పేర్కొన్నారు. గుగుల్‌లోకి వెళితే ఈ విషయాలు అందరికీ తెలుస్తాయన్నారు. తమకు సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారాలు సమాచారం ఇవ్వడంలేదని ధర్మాసనానికి సీబీఐ తరపు న్యాయవాది వివరించారు. సీబీఐ అడిగిన సమాచారాన్ని తాము ఎప్పటికప్పుడు ఇస్తున్నామని సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారాల న్యాయవాదులు చెప్పారు. దీంతో హైకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. జనవరి 25వ తేదీలోపు కేసు దర్యాప్తు ఎంతవరకు వచ్చింది అందులో అంశాలు, విదేశాల్లో ఉన్న నిందితులను అరెస్ట్‌కు తీసుకుంటున్న చర్యలపై పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అఫిడవిట్‌ను పరిశీలించి ఏం చేయాలన్న అంశంపై తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు పేర్కొంది.

## ఆ కేసులు ఎత్తివేయండి.. జగన్‌కు లోకేశ్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

"ప్రభుత్వ వైఫల్యాలతో వ్యవసాయరంగం సంక్షోభంలో పడింది. ధాన్యం బకాయిలు, పంట నష్ట పరిహారం రాకపోవడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఎన్‌సీఎస్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు రూ.17 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. బిల్లులు చెల్లించని యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా చెరకు రైతులపై కేసులు పెట్టడం అన్యాయం. వెంటనే రైతులపై పెట్టిన కేసులను ఎత్తేసి బకాయిలు చెల్లించాలి." అని లోకేశ్ లేఖలో కోరారు.

## అంతర్జాతీయ షిర్డీసాయి సమాజ్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గా మరో సారి ఎన్నిక అయిన పూసపాటి బాలాజి



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణ ములోని శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ అధ్యక్ష్యులు పూసపాటి బాలాజి ని ఆదివారం ముంబై కి చెందిన అంతర్జాతీయ షిర్డీసాయి సమాజ్ వారి దేశ స్థాయి లో అసంస్థ సభ్యుల కు జరిగిన ఆన్లైన్ వోటింగ్ లో బాలాజి ని 3 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గా ఎన్నుకున్నారు.కరోనా కారణముగా ఈ ఎన్నికలు రెండు సంవత్సరాలు నుంచి ఆగినాయి అని,సంస్థ సభ్యులు మరలా ఎన్నుకున్నందుకు సంతోషముగా ఉందని బాలాజీ పేర్కొన్నారు.ఇదంతా భగవంతుని ఆశీస్సులతో పాటు దాతలు,పేట ప్రజల సహాయ సహకారాలతో జరిగిందని ,ఆ సంస్థ ద్వారా ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ లో సేవ కార్య క్రమాలు నిరవహించి పేద ప్రజలకు,విద్యార్థులు కు సహాయం చేయ వచ్చునన్నీ ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి తెలిపారు.

## జేఏసీ పిలుపు మేరకు ఉపాధ్యాయుల నిరసన



చిలకలూరిపేట (ప్రజాపాలన ప్రతినిధి)ఏపీ జేఏసీ, ఏపీ జేఏసి అమరావతి ఐక్యవేదిక పిలుపుమేరకు, పీఆర్సీ,డీఏ,సాధన, సిపియస్ రద్దు తదితర 71 డిమాండ్ల సాధన కై ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం తహశీల్దారు కార్యాలయం వద్ద జేఏసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఉద్యోగ,ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,పీఆర్సీ నివేదిక బహిర్గతం చేయాలని.55 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు ప్రభుత్వంలో భాగంగా పరిగణించాలన్నారు.ప్రజల సంక్షేమంతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి కూడ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల ఫ్రెండ్లి ప్రభుత్వంగా ఉంటామన్న హామీ అమలు చేయాలన్నారు.నర్సరావుపేట డివిజన్ రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు నాంపల్లి.నాగమల్లేశ్వరరావు, రాష్ట్రోపాధ్యాయసంఘం రాష్ట్రకమిటీ కన్వీనర్ పోటు.శ్రీనివాసరావు.యస్టీయూ నాయకులు పమ్మి.వెంకటరెడ్డి.సంపత్ బాబు,వేంకటేశ్వరరావు, జి.కోటేశ్వరావు.విఆర్వోలు రవి తదితరులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య సంస్మరణ సభలో కోన



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి: ఈ రోజు పీవీ పాలెం మండలం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు మాజీ తమిళనాడు గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య సంస్మరణ సభలో పాల్గొని రోశయ్య గారి చిత్ర పటం వద్ద ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి శ్రీ కోన రఘుపతి మరియు మార్కెట్ యార్డ్ వై ఎస్ చైర్మన్ లీలా శ్రీనివాస రెడ్డి మరియు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారులి

## దళిత ఆత్మీయ సన్మాన సభ



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :- దళిత ఆత్మీయ సన్మాన సభలో విలియం బూత్ కాలేజీలో పనిచేసి రిటైర్డ్ అయిన కాగిత వరప్రసాద్ ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్దారు,విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనది, 36 సంవత్సరాలుగా విద్యా రంగంలో పనిచేస్తూ కొన్ని వందల మంది విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాగిత వరప్రసాద రావు దక్కిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వీట్ షాపు ప్రారంభించిన కోన రఘుపతి



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి: రథం బజార్లోని బూర్లె అనిల్ గారి మిఠాయి పొట్లం అనే స్వీట్ షాపు ఈరోజు ఉదయం 10 గంటలకు బాపట్ల శాసనసభ్యులు ఆంధ్ర రాష్ట్ర ఉప సభాపతి గౌరవనీయులు కోన రఘుపతి చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది.

## మంత్రిబాలినేని జన్మదినవేడుకలు నిర్వహించే అవకాశం రావడం అదృష్టం



చీరాల(ఒంగోలు) : మంత్రిబాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించే అవకాశం రావడం, అదృష్టంగా భావిస్తున్నామని అభివృద్ధి విషయంలో, పార్టీలకతీతంగా, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, అహర్నిశలు శ్రమించే తత్వం, మంత్రి బాలినేని సొంతమని, వైసీపీ సీనియర్‌నేత మాజీ వైస్‌ఎంపీపీ పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసిపి యువనేత రొండా.భరత్ లు అన్నారు. మాజీవైస్‌ఎంపీపీ పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసిపి యువనేత రొండా.భరత్ ల సంయుక్తఆధ్వర్యంలో, వైసీపీనేతలు, కార్యకర్తలు అభిమానులసమక్షంలో, మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి జన్మదినవేడుకలను, కన్నుల పండువగా నిర్వహించారు.వేటపాలెం



మండలంలో వేంచేసి ఉన్న, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలలో, భారీగా బాణసంచా కాలుస్తూ, అత్యంత భారీ కేక్‌ను కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు.అనంతరం భారీ అన్నదానకార్యక్రమం నిర్వహించారు.మాజీ వైస్‌ఎంపిపి పిన్నపరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేస్తున్న కృషి,నాయకులకు,కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని, అన్నారు. అభివృద్ధి విషయంలో, పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అహర్నిశలు శ్రమించే తత్వం మంత్రి బాలినేని సొంతమన్నారు.తండ్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బాటలోనే తనయుడు ప్రణీత్ రెడ్డి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలోను, సామాజిక సేవ కార్యక్రమాలలోనూ, ముందుండటం ప్రశంసనీయమన్నారు. మంత్రిబాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించే అవకాశం రావడం, అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మాజీ వైస్‌ఎంపీపీ పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి,యువనేత రొండా భరత్ లు పేర్కొన్నారు. వైసిపి యువనేత రొండా భరత్ మాట్లాడుతూ, మంత్రి బాలినేని ప్రజా సంక్షేమాన్ని కోరుతూ, ప్రజాసేవకే అంకితమైన మంత్రి బాలినేని తనకు ఆదర్శమని, మంత్రి తనయుడు బాలినేని ప్రణీత రెడ్డి స్ఫూర్తితో, ప్రణీత్ రెడ్డి తో కలిసి, వైసిపి యువతను, పార్టీని బలోపేతం చేసేందుకు, కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, రొండా భరత్‌రెడ్డి, అందె కృష్ణ, కోడూరు ప్రసాద్ రెడ్డి,బక్కా శివప్రసాద్ రెడ్డి, గోలి.గంగాధర్, దంతం హనుమంతరావు, పల్లప్రోలు శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కిరణ్ తదితర నాయకులు, వైసిపి కార్యకర్తలు, మంత్రి బాలినేని అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 14న స్వర్గీయ కొణిజేటి రోశయ్య సంతాప సభ



చీరాల(ఒంగోలు) : ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కీ.శే.డాక్టర్.కొణిజేటి రోశయ్య సంతాప సభ, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి,మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యములో, ఈ నెల 14వ తేది శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘ కళ్యాణ మండప మునందు, ఉదయం 10.30 ని.లకు నిర్వహించబడునని తెలిపారు.చీరాల పట్టణములోని వైస్సార్సీపీ కార్యాలయములో వైస్సార్సీపీ నాయకులు పత్రిక సమావేశము నిర్వహించి, వివరాలు వెల్లడించారు. కావున ఈకార్యక్రమమునకు రోశయ్య అభిమానులు, వైస్సార్సీపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమములో ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగొరీ, డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు, ఎల్ఐసి.సుబ్బారావు, కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, చీరాల రూరల్ వైస్సార్సీపీ కన్వీనర్ మేడిబోయిన బలరాం రెడ్డి, మాజీ కౌన్సిలర్ శీలంశ్యామ్, గుద్దంటి రాధాకృష్ణ , దాసరి శ్రీకాంత్, వూటుకూరి బద్రి, పోలుదాసు అంజిబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన అసమర్ధమని విమర్శిస్తూ టిడిపి గౌరవసభలు



పర్చూరు(ఒంగోలు) : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విలువ్వేంరకం, పర్చూరుఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యవేక్షణ లో, జరుగుతున్న టిడిపిగౌరవసభలకు, పెద్దసంఖ్యలో ప్రజలు హాజరవటం, వైసిపినేతల గుండెల్లోగుబులు రేపుతుంది. నిజంగానే ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో ఉందా.?, అని భవిష్యత్ పరిస్థితి ఏంటి.? అని మదనపడుతున్నారు. ఆయా గౌరవసభలకు టిడిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులేకాకుండా,సామాన్య ప్రజలు హాజరవటం గమనార్హం. ప్రభుత్వపాలన అసమర్ధమని విమర్శిస్తూ, ప్రభుత్వ అసమర్ధ, అరాచక పాలనను నిరసిస్తూ,ఇంకొల్లుమండలం నాగండ్ల,పెద్దనక్కలపాలెం, కొత్తపాలెం,పావూలూరు గ్రామాలలో, జరిగిన గౌరవ సభలలో,పెద్ద సంఖ్యలో మహిళలు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ బాలవీరరాఘవస్వామి దేవస్థాన నూతన పాలకవర్గ ఎన్నిక



చీరాల(ఒంగోలు) : చీరాలమండలం, ఈపురుపాలెంగ్రామంలోఉన్న, శ్రీ వేదవల్లి కనకవల్లి సమేత శ్రీ బాలవీరరాఘవస్వామి దేవస్థాన ఆవరణలో, వెల్తాని రాములు అధ్యక్షతనజరిగిన, సర్వసభ్యసమావేశంలో దేవస్థాన నూతన పాలకవర్గమును ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వెల్తాని.హేమచంద్ర వరప్రసాద్, కార్యదర్శిగా దామర్ల శివసాంబయ్య, ఉపాధ్యక్షులుగా అచ్చులముసలయ్యులు ఎన్నిక కాబడ్డారు.సభ్యులుగా పంచుమర్తి సాయిబాబు,గ్రంధి నరసింహారావు,నారాస్యనం శ్రీనివాసాచార్యులు,యడ్లపలి జ్ఞానేశ్వరరావు,దామిశెట్టి వెంకటపున్నారావు,గట్టు సుబ్బారావు,వెల్తాని బుజ్జిబాబు,అవ్వారు సాంబశివరావు ఎన్నికైనారు.

## విద్యార్ధులకు సాయం




ఏలూరు ప్రజా పాలన ప్రతినిధి: ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మండలం మాదేపల్లి గ్రామం లో పేద పిల్లలు చదువులో ముందుండాలనే ఉద్దేశంతో బ్రిడ్జి ఆఫ్ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 మెరిట్ విద్యార్థులకు, రైస్ బ్యాగ్స్ మరియు నగదును ట్రస్ట్ నిర్వాహకులు తోట అంతోనీ అందజేశారు. ఏలూరు మండలం మాదేపల్లి గ్రామంలో బ్రిడ్జి ఆఫ్ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఫాదర్ తోట జోసెఫ్ ఆధ్వర్యంలో 80మంది మెరిట్ విద్యార్థులను గుర్తించి ఎనిమిది సంవత్సరాల నుండి ఒక్కో విద్యార్థికి మూడు వేల రూపాయల నగదు మరియు 25కేజీల రైస్ బ్యాగ్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా తోట అంతోనీ మాట్లాడుతూ మాదేపల్లి,కాట్లంపూడి, జాలిపూడి, దెందులూరు,పోణంగి గ్రామాలకు చెందిన చదువుపై మక్కువ ఉండి ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న మెరిట్ విద్యార్థులకు చేయూత నిచ్చేందుకు బ్రిడ్జి ఆఫ్ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఫాదర్ తోట జోసెఫ్ వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముందుకు వచ్చారని ఫాదర్ తోట జోసెఫ్ ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయాలని సంవత్సరంలో డిసెంబర్ మరియు జూన్ నెలలలో ఈ కార్యక్రమాలు చేపటడం జరుగుతుందని వెల్లడించారు. అన్నారు అనంతరం ప్రతీ ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ తదీతరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 30 వినతుల స్వీకరణ



నరసావురం, డిసెంబర్ 13న (ప్రజాపాలన ప్రతినిధి) : స్పందన కార్యక్రమంలో పాల్గొనే పిర్యాదుదారులు కోవిడ్ నిబంధనలను అనుసరించి మాస్కులను ధరించి తమ ఫిర్యాదులను అందజేయాలని సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సూచించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలనుండి సుమారు 30 పిర్యాదులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ప్రతి అర్జీని ఆయన పూర్తిగా పరిశీలించి తగిన పరిష్కారం లభిస్తుందని పిర్యాదు దారులకు బరోసా ఇచ్చారు. ఆయా సమస్యల తక్షణ పరిష్కారం కోసం వివిధశాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి యస్.వి.సుబ్రహ్మణ్యం, కె.ఆర్.సి తహసిల్దార్ ఆర్.వి. కృష్ణారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 14, డిసెంబరు 2021


## ముంచుకొస్తున్న ముప్పు

సమస్త జీవన రంగాలనూ ఇప్పటికే చుట్టుముట్టిన ప్లాస్టిక్ వ్యర్థాలు ముమ్ముందు మరింత ముప్పుగా పరిణమించబోతున్నాయని పర్యావరణ మంత్రిత్వ శాఖ నివేదిక చేస్తున్న హెచ్చరిక అందరి కళ్లూ తెరిపించాలి. ఈ బెడద నుంచి బయటపడాలన్న ప్రయత్నాలు నత్తనడకనే ఉండటం ఆందోళన కలి గిస్తోంది. దేశంలో ఏటా 33 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పుట్టుకొస్తున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు(సీపీసీబీ) ఎన్నడో అంచనా వేసింది. అయిదేళ్లలో ఇది రెట్టింపుకన్నా ఎక్కువైందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సగటున ఏడాదికి 21.8 శాతం వ్యర్థాలు కొత్తగా వచ్చిపడుతున్నాయి. ఇందుకు ఆధునిక జీవనశైలిని, ప్రభుత్వాల నిర్లిప్త ధోరణిని ప్రధానంగా తప్పుబట్టాలి. ఏడాదిన్నరగా పట్టి కుదుపుతున్న కోవిడ్ మహమ్మారి కూడా ఈ వ్యర్థాల పెరుగుదలకు కారణమే. అయినా కదలికేది? ప్లాస్టిక్ వ్యర్థాల్లో 66 శాతం వాటా మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, బెంగాల్, తమిళనాడులదే. ఆ రాష్ట్రాలు అమలు చేసే చర్యలు, వాటి లోటుపాట్లు సమీక్షించి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తగిన సలహాలివ్వాలి. ఆ పని చురుకందుకోవాలి. ఇతర వ్యర్థాలతో పోలిస్తే దీన్ని వదుల్చుకోవడం అంత సులభం కాదు.ప్లాస్టిక్ వాడకం సదుపాయంగా ఉంటుందని చాలామంది చూస్తారు తప్ప, వాడి పడేశాక ఆ వ్యర్థాలు ఏమవుతాయన్న స్పృహ ఉండదు. పునర్వినియోగ ప్రక్రియతో అవి కొత్త రూపు సంతరించుకోవడం అంతంత మాత్రమే. దాని వాటా కేవలం 9 శాతం మాత్రమే. మిగతాదంతా నేలపై, డ్రైనేజీల్లో, నదులు, సముద్ర జలాల్లో చేరుతుంది. అవగాహన కొరవడి 12 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెడుతున్నారు. అది మరింత ముప్పుగా మారుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు మనుషుల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతోపాటు పశుపక్ష్యాదులకు సైతం ప్రాణాంతకంగా పరిణమిస్తాయని, వందల ఏళ్లపాటు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయనే చైతన్యం జనంలో కొరవడుతోంది. ఒకసారికి మాత్రమే వినియోగపడే ప్లాస్టిక్‌ను క్రమేపీ నిషేధించాలని మన దేశం చాన్నాళ్లక్రితమే అనుకుంది. అందుకు సంబంధించిన నిబంధనలు సైతం 2016లో ఖరారయ్యాయి. మరో రెండేళ్లకు పూర్తి స్థాయి నిషేధం దిశగా చర్యలుండాలని కూడా సంకల్పించుకున్నారు. కానీ ఆచరణ అంత మెరుగ్గా లేదు. వచ్చే ఏడాది జూలైకల్లా ఒకసారి వాడే ప్లాస్టిక్‌ను నిషేధించాలనుకుంటున్నట్టు 3 నెలల క్రితం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్లాస్టిక్ అనగానే అందరికీ ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. కానీ 320 మైక్రాన్‌ల నుంచి 50 మైక్రాన్‌లకన్నా తక్కువుండే ప్లాస్టిక్ సంచులవరకూ అన్నీ పర్యావరణాన్ని నాశనం చేసేవే. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా కేంద్ర రసాయనాలు, పెట్రో కెమికల్స్ విభాగం మార్గదర్శకాలను రూపొందించి రాష్ట్రాలకు పంపింది. కానీ వాటిని ఒక్కో రాష్ట్రం ఒక్కోవిధంగా అర్థం చేసుకుని నిబంధనలు తీసుకొచ్చాయి. ఏ రెండు రాష్ట్రాల మధ్యా సారూప్యత లేకుండా నిబంధనలుండటం వల్ల ఉత్పత్తిదారులు సులభంగా తప్పించుకుంటున్నారు. చర్యలు తీసుకునే విషయంలోనూ వివక్ష కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ప్రభుత్వాలు ఎంతసేపూ చిన్న, మధ్యతరహా ఉత్పత్తిదారులపై ప్రతాపం చూపుతాయి తప్ప ప్లాస్టిక్ సీసాలు, ఇతరత్రా ఉత్పత్తున్తలు చేసే భారీ సంస్థల జోలికిపోవు. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌ను ప్రపంచంలో అధికంగా ఉత్పత్తి చేసే సంస్థలేమిటో ఆరాతీయగా అందులో 90 శాతం కార్పొరేట్ కంపెనీలు ఉన్నాయని తేలింది. మనదేశానికి సంబంధించినంతవరకూ గెయిల్, ఇండియన్ ఆయిల్, హల్దియా పెట్రో కెమికల్స్, రిలయన్స్ తదితర సంస్థలు ఆ జాబితాలో ఉన్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాల్లో ప్యాకేజింగ్ వాటా 60 శాతం ఉంటుందని లెక్కేస్తున్నారు. కానీ దాన్ని అరికట్టడంపై ఇంతవవరకూ సరైన అవగాహన లేదు. 2016లో రూపొందిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ ఉత్పత్తిదారు, దిగుమతి చేసుకునే సంస్థ, దాన్ని వినియోగించే సంస్థ ఆ వ్యర్థాల నిర్వహణకు జవాబుదారీతనం వహించాలి.ఇంతవరకూ అది అమల్లోకి రాలేదు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ చెత్తలో కలిసిపోయి, నదీజలాల్లోకి చేరి పర్యావరణం కాలుష్యమయం అవుతోంది. వాటిని తిని మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగానికి అనువుగా మార్చుకునే సాంకేతికత అందుబాటులోకొచ్చినా వినియోగించుకునేవారు స్వల్పం. ఆమధ్య భారతీయ వాణిజ్య, పారిశ్రామిక సంస్థల సమాఖ్య వెలువరించిన నివేదిక ప్రకారం దేశంలో కేవలం 7,500 రీసైక్లింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. వీటిలో అధికంగా చిన్నతరహా పరిశ్రమలే. మహమ్మారిలా విస్తరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను అదుపు చేయడం వీటివల్ల సాధ్యమేనా? మరింత మెరుగైన సాంకేతికత, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడంలో శాస్త్రీయ విధానాల అమలు, బడా సంస్థలు సైతం రీసైక్లింగ్ యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవడం వంటివి చేస్తేగానీ లక్ష్యసాధన నెరవేరదు. ప్రభుత్వాలు చురుగ్గా కదలకపోతే సమస్య అదుపు తప్పుతుంది. కొన్ని రాష్ట్రాలు ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసి రహదార్లు నిర్మించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. వీటికి నిర్మాణ వ్యయం తగ్గడంతోపాటు, మన్నిక కూడా అధికమంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు విరుచుకుపడటానికి, ప్రాణాంతక వ్యాధులు విస్తరించడానికి పర్యావరణ విధ్వంసమే కారణమని పదేపదే రుజువవుతోంది గనుక ఈ సమస్యను ఇంకెంతమాత్రమూ ఉపేక్షించడానికి లేదు. గాలి, నీరు, నేల... ఇలా అన్నిటినీ సర్వనాశనం చేసే ప్లాస్టిక్ వినియోగంపై అందరినీ చైతన్యవంతం చేసే కార్యాచరణ తక్షణావసరం.

# రైతు విజయంలో మహిళల వీరోచిత పాత్ర



రైతు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో మహిళల భాగస్వామ్యం భారత మహిళా రైతులకు ఒక పెద్ద విజయం. పురుషులతో సమానంగా మహిళలు కూడా రైతులుగా సహకారం అందించారు. మహిళా సాధికారత గురించి అర్థం లేని గంభీరమైన ప్రకటనలు చేసిన విధంగా కాక, ప్రజాస్వామిక పద్ధతిలో ఒక వర్గ పోరాటం ద్వారా సాధించిన ఈ విజయం భిన్నమైనది.'మనం సాధారణంగా గ్రామీణ మహిళలు నిరక్షరాస్యులని అనుకుంటాం. కానీ రైతు ఉద్యమం ద్వారా వారు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ఎలా పోరాడాలో చూపించారు. వారు ఎంతో మానసిక పరిపక్వతతో, ధైర్యసాహసాలతో పోరాట పటిమను చూపించారు. తమ హక్కులను అర్థం చేసుకోవడమే కాదు. వాటి కోసం పోరాటం చేశారు.రైతు చట్టాలు సృష్టించే ఇబ్బందులు తెలిసిన నిరక్షరాస్యులైన మహిళలు...సింఘు, టిక్రీ, ఘాజీపూర్, షాజహాన్ పూర్, పల్వల్ లోని నిరసన ప్రాంతాల్లో ఒక బలమైన శక్తిగా నిలిచారు. తలపై పసుపు పచ్చని ముసుగులతో ఉన్న మహిళా రైతులు, సంవత్సర కాలంలో పురుషులతో సమానంగా అనేక కష్టనష్టాలను తట్టుకొని వారి వెన్నంటే ఉన్నారు. మూడు రైతు చట్టాలను రద్దు చేయాలనే రైతుల ప్రధాన డిమాండ్ నెరవేరడానికి సంవత్సరకాలం తీసుకుంటుందని మహిళలు ఊహించలేదు. కానీ, కాలం గడిచే కొద్దీ, ఒక కర్కశ ప్రభుత్వంతో తలపడుతున్నామనే విషయం వారికి అర్థమైంది. తమ భూములను, తమ పిల్లల భవిష్యత్తును రక్షించుకునేందుకు ఎంతకైనా తెగించే బలాన్ని ప్రతికూల పరిస్థితులే కల్పించాయి. వారు ట్రాక్టర్లు నడిపారు. పురుషులతో పాటు వంటశాలలను నిర్వహించారు. నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యమం కొనసాగడానికి అవసరమైన అన్ని పనులను చేశారు. భారతీయ కిసాన్ యూనియన్ (బి.కె.యు) రైతాంగ ఉద్యమం కోసం పెద్ద సంఖ్యలో మహిళలను సమీకరించింది. ''రైతు చట్టాల ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు, వాటికి పరిష్కారం ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేశాం. ఈ రైతు చట్టాలు చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులే గాక ప్రతీ ఒక్కరి చావుకు కారణమవుతాయని తెలుసుకున్న తరువాత నిరసనలను తీవ్రం చేయాలని నిర్ణయించామ'ని పంజాబ్ బికెయు అనుబంధ మహిళా సంఘ అధ్యక్షురాలు హరీందర్ బిందు తెలిపారు. 'మహిళలను ఇళ్ళ నుంచి బయటకు తీసుకొచ్చేందుకు మేం గ్రామగ్రామాన ప్రదర్శనలు నిర్వహించాం. మహిళలు పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారు. వారు ఇంటి పని, పొలం పని ముగించుకుని మీటింగ్‌కు హాజరయ్యేవారు. ప్రతి రోజు ఉదయం 4 గంటలకు లేచి రాత్రి 11 గంటలకు పడుకునే వారు. భూమి లేకుంటే, వెలిగించేందుకు పొయ్యి ఉండదని వారు తెలుసుకున్నారు. ఆరు వందల గ్రామాల నుండి 26 వేల మంది మహిళలు ఈ నిరసనలలో పాల్గొన్నారు. ఆనాటికి కేంద్ర మంత్రిగా ఉన్న హర్‌సిమ్రత్ కౌర్ కు వ్యతిరేకంగా మహిళలు నిరసన తెలియచేయడంతో ఆమె 2020 సెప్టెంబర్ లో మంత్రి పదవికి రాజీనామా చేశార'ని బిందు తెలిపారు. ఈ పోరాటం కార్పొరేట్ వ్యవస్థకు, ఆ వ్యవస్థను సమర్థించే రాజకీయ పార్టీలకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగింది. పెట్రోల్ బంకులు, రిటైల్ షాపులు, కొన్ని గ్రూపులకు చెందిన బహుళజాతి షాపుల ముందు మహిళల నిరసనలు వెల్లువెత్తాయి. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రైవేటు కంపెనీలు నిర్వహించే 'టోల్ ప్లాజా'లు (రైతులు, మహిళల నిరసనల వలన) ఢిల్లీ–పంజాబ్ మధ్య తిరిగే వాహనాల నుండి ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా వదిలేశారు. '2020 నవంబర్ 26న ఢిల్లీ ప్రదర్శనకు అవసరమైన ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను సమీకరించడం ద్వారా మహిళలు సహాయపడ్డారు. ఇది కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం మాత్రమే కాదు. ఇది సామ్రాజ్యవాదానికి కూడా వ్యతిరేకంగా జరిగే పోరాటం అనే విషయం వారికి తెలుసని' హరీందర్ బిందు చెప్పారు. పంజాబ్ మహిళలు 2020 నవంబర్ 27న పోలీస్ బారికేడ్లను నెట్టుకొని హర్యానా లోని దబ్వాలీ, ఖనౌరీలకు వచ్చారు. పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళలను చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. వారు అందించిన స్ఫూర్తితో హర్యానా మహిళలు వెంటనే సింఘు, టిక్రీ ప్రాంతాల్లోని నిరసనల్లో పాల్గొన్నారు. జనవరి 26న మహిళలు పంజాబ్ లో ట్రాక్టర్ల ప్రదర్శన చేశారు. ఆ రోజు వారిలో చాలా మంది ఢిల్లీలో జరిగిన కిసాన్ పరేడ్ లో పాల్గొన్నారు. పురుషులు నిర్వహించాల్సిన బాధ్యతను మహిళలు నిర్వహించిన తీరుకు ఆ ఉద్యమం ఒక సాక్షీభూతంగా నిలిచింది. నిరసన ప్రదేశాలలో పురుషులు వంట, వడ్డన, పాత్రలు శుభ్రపరిచే పని చేస్తూ కనిపించారు. ప్రతీ రోజూ టీవీ సీరియళ్లను వీక్షించే మహిళలంతా ఇప్పుడు రైతు చట్టాలపై ప్రసారమయ్యే వార్తలు, చర్చలను వీక్షించే పనిలో నిమగమయ్యారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారు జాగ్రత్తగా విన్నారు.

సమాన భాగస్వాములుగా...

ఆర్డినెన్సుల ద్వారా రైతు చట్టాలను ప్రకటించినప్పుడు, ఫైనాన్స్ కంపెనీలు సృష్టించే సమస్యల గురించి 'పంజాబ్ కిసాన్ యూనియన్' విశ్లేషించిందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జస్బీర్ కౌర్ అన్నారు. ఆర్డినెన్సుల ద్వారా సంభవించే ప్రమాదాన్ని గుర్తించి, మహిళలు కూడా నిరసనలలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నారు. పంజాబ్‌లో రైళ్ళ పునరుద్ధరణ తరువాత మహిళలు ఢిల్లీ వెళ్ళగలిగారు.

జనవరి 18 కార్యక్రమాన్ని 'మహిళా కిసాన్ దివస్'గా గుర్తించారు. "మహిళలకు ఆస్తిలో వాటా ఇవ్వలేదు. వ్యవసాయ సంబంధిత ప్రక్రియల్లో భాగస్వామ్యం లేదు. కానీ రైతు కుటుంబాలకు చెందినవారిగా అనేక వ్యవసాయ పనుల్లో బాధ్యత ఉంటుంది కాబట్టి, వారు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకున్నారని'' కౌర్ చెప్పారు. కొందరు మహిళలు సంవత్సరం పొడవునా ఉద్యమం జరిగిన ప్రాంతంలోనే ఉన్నారు. మహిళలను వంట చేయడానికి తీసుకొచ్చారా అని ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కౌర్ ఆశ్చర్యపోయి, వంట చేసేది పురుషులేనని (మహిళల సహాయంతో) చెప్పారు. బహిరంగంగా మాట్లాడేందుకు సిగ్గుపడిన మహిళలు ఇప్పుడు ఆ అవరోధాలను బద్దలుకొట్టారు. వారు నిరసన పాటలను కూడా ఆలపిస్తున్నారని కౌర్ చెప్పారు. జనవరి 7వ తేదీన ప్రధాన రహదారి చుట్టుపక్కల నిర్వహించిన ప్రదర్శనలో మహిళలు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లను నడిపారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, హర్యానా నుండి మహిళలు భారీగా తరలివచ్చారని కౌర్ చెప్పారు. హర్యానా మహిళలంతా ముసుగులు ధరించి ఉద్యమంలో పాల్గొన్నారు. ఒక గ్రామంలో, సరిహద్దు ప్రాంతంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇంటికొకరిని పంపించాలని మహిళలే ప్రకటించి, సమీకరించే బాధ్యతను తమంతట తామే తీసుకున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ, వారి పిల్లల కోసం మెరుగైన వైద్యం, విద్య గురించి మాట్లాడడం నిజంగా గొప్ప విజయంగా భావించవచ్చు. దశాబ్దాల తరబడి లోలోపల వుండిపోయిన తమ భావాలను బహిరంగంగా వ్యక్తీకరించే విధంగా, రైతు ఉద్యమంలో భాగస్వాములైన మహిళలకు ఇదొక అవకాశమని ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) మాజీ జాతీయ కార్యదర్శి జగ్మతీ సంగ్వాన్ చెప్పారు. కుటుంబ పెద్దలు వీరిని అనుచరులుగా తీసుకొచ్చినట్లు కాకుండా చైతన్యవంతమైన భాగస్వాములుగా మహిళలు ఈ ఉద్యమానికి ఆకర్షితులయ్యారని జగ్మతి చెప్పారు. ప్రజా ఉద్యమాలలో, సామాజిక, మత సంబంధమైన సభల్లో భాగస్వాములైన చరిత్ర పంజాబ్ మహిళలకు ఉంది. అయితే హర్యానా మహిళల భాగస్వామ్యం ఒక అసాధారణమైన కొత్త విషయం. కొద్దిపాటి భూమి ఉన్న కుటుంబాలకు ఈ రైతు చట్టాలు కొత్త ప్రమాదాలను సృష్టించాయి. ఆ భూమిలో భాగాన్ని కోరుకున్న మహిళలు ఈ నూతన రైతు చట్టాలు, భూసేకరణ చట్టం కింద తమ భూములను కోల్పోతామనే భయాన్ని ఎదుర్కొన్నారని జగ్మతి పేర్కొన్నారు.

అసంఖ్యాక ప్రతిబంధకాలు ...

ఢిల్లీలో వాతావరణ మార్పులు, మహిళలకు సంబంధించిన ఇతర సమస్యలు ఒక పెద్ద సవాల్ గా మారాయి. 'మేం ఢిల్లీ వెళ్ళినప్పుడు అంతా బహిరంగ ప్రదేశమే. మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం అతి పెద్ద సమస్య. మహిళల కోసం ప్రత్యేకంగా పబ్లిక్ మరుగుదొడ్లు లేవు. కొన్ని రోజుల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పంజాబ్ నుండి ప్రారంభమైనపుడు, హర్యానా లోని మేహమ్ సబ్జీ మండీ దగ్గర ఆగాం. భయంకరమైన చలి అయినప్పటికీ మేం మానసికంగా సిద్ధపడే ఉన్నాం. టిక్రీ దగ్గర ప్రదర్శన మొదలైనప్పుడు, మాకు అవసరమైన వస్తువులు సమకూర్చారు. కానీ, మునుపెన్నడూ ఎవ్వరూ చేయని విధంగా మాకు స్థానిక ప్రజల నుండి మద్దతు లభించింది. క్రమక్రమంగా తగిన విధంగా టెంట్లు, టాయిలెట్లు ఏర్పాటు చేసిన తరువాతే మేం నిద్ర పోయామని" హరీందర్ బిందు చెప్పారు. భగత్ సింగ్ మేనకోడలు గుర్జీత్ కౌర్ డెబ్బై ఏళ్లకు పైబడిన వయసులోనూ రైతు నిరసనల న్నిట్లో పాల్గొన్నారు. ఏ రాజకీయ పార్టీకి చెందని ఆమె...అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలలో పాల్గొంటారు. 'మనం సాధారణంగా గ్రామీణ మహిళలు నిరక్షరాస్యులని అనుకుంటాం. కానీ రైతు ఉద్యమం ద్వారా వారు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ఎలా పోరాడాలో చూపించారు. వారు ఎంతో మానసిక పరిపక్వతతో, ధైర్యసాహసాలతో పోరాట పటిమను చూపించారు. తమ హక్కులను అర్థం చేసుకోవడమే కాదు. వాటి కోసం పోరాటం చేశారు. నేను హర్యానా నుండి వచ్చిన మహిళలను కలిశాను. వారు పంజాబ్ మహిళలను ఎంతగానో ప్రశంసించారు. వారి గ్రామాలకు వచ్చి, వారి కుటుంబీకులతో మాట్లాడమని మమ్ముల్ని అడిగారు. నేను వస్తానని చెప్పాను. కానీ రెండు మూడు రోజుల్లోనే, నిరసనలలో పాల్గొనేందుకు హర్యానా నుండి పెద్ద సంఖ్యలో మహిళలు వచ్చారు. ముసుగులు తొలగించి, రైతు చట్టాల గురించి తెలుసుకోడానికి ఆసక్తి చూపార'ని గుర్జీత్ కౌర్ చెప్పారు.

హర్యానా మహిళలు ...

హర్యానా మహిళలు గడప దాటి రైతు ఉద్యమంలో పాల్గొనడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని...జగ్మతీ సంగ్వాన్, గుర్జీత్ కౌర్, జస్బీర్ కౌర్, హరీందర్ బిందు అన్నారు. మహిళల భాగస్వామ్యం రెండు రూపాల్లో జరిగింది. తమ కుటుంబం లోని పురుషులను పోరాటంలో పాల్గొనమని చెప్పి వ్యవసాయం, ఇంటి బాధ్యతలను భుజానికెత్తుకొన్న మహిళలున్నారు. వారి కుటుంబాలను ఎదిరించి రైతు నిరసనలలో పాల్గొన్న మహిళలున్నారు. నిరసన చేసే ప్రాంతాల్లో తమ పిల్లలతో సహా వచ్చిన మహిళలు వారికి ఆన్‌లైన్ తరగతులలో సహకరించారు. మిగతా సందర్భాల్లో పిల్లల వేదికకు సంబంధించిన విధుల్లో, భోజనశాల్లో వలంటీర్లుగా ఉద్యమ కొనసాగింపుకు సహాయపడ్డారు. ప్రభుత్వం నిరసనకారులను జాతి వ్యతిరేకులుగా, తీవ్రవా దులుగా ముద్ర వేసి వ్యతిరేక ప్రచారానికి పూను కున్న కారణంగా నిరసన చేస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఉన్న వారు మహిళలకు టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ఇచ్చేందుకు సంకోచించారు. హర్యానాకు చెందిన ఒక కుటుంబం తమ బాత్‌రూమ్ తెరవడం ద్వారా రైతు ఉద్యమానికి సహకరించింది. సంవత్సర కాలంపాటు జరిగిన సుదీర్ఘ రైతు ఉద్యమం అనేక మంది ప్రజల జీవితాలపై ప్రభావం చూపింది. రైతు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో మహిళల భాగస్వామ్యం భారత మహిళా రైతులకు ఒక పెద్ద విజయం. పురుషులతో సమానంగా మహిళలు కూడా రైతులుగా సహకారం అందించారు. మహిళా సాధికారత గురించి అర్థం లేని గంభీరమైన ప్రకటనలు చేసిన విధంగా కాక, ప్రజాస్వామిక పద్ధతిలో ఒక వర్గ పోరాటం ద్వారా సాధించిన ఈ విజయం భిన్నమైనది.

## పర్యవసానం

సంపద ఆవును కట్టిపడేసి
ప్రజల మూతిగట్టి
దేశ పొదుగును వదలకుండా
కార్పొరేట్లకు పితుకుతుంటే
పేద, మధ్య తరగతి
ఉద్యోగ వర్గాలు
లేచీ లేవని లేగ దూడలై
కుములుతున్నాయిజి
లేవని లక్షణాన్ని
అవిటితనం అనుకున్నారేమో
పాలకుల లెక్కలేనితనం
చూరెక్కి వెక్కిరిస్తోంది
అక్కడా ఆగకుండా

పెట్రో చక్రంతో
ధరల మంటబెట్టి
చేతికి ఎముక లేకుండా
కలవాళ్ళకు వడ్డించే దొడ్డ దొరలు
బడుగులపైజి
మోయలేని భారాలు
మోపీ ... మోపీ
అందువల్ల రేగే గాయాలతో
జనాగ్రహం రగలకుండా
'సంక్షేమం లంచాన్ని
లేపనంగా పూస్తున్నారు
భారం ఘోరంగా మారి
మంటై మసి చేసే నాడు



మంటబెట్టిన వాడిని చూసి
ఎంత గొర్రె అనుకున్నా

ఎనుబోతై తిరగబడదా?
'పాల'క చక్రం విరిగి పోదా?

# మిరప రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి





చీరాల(ఒంగోలు) : నల్ల తామర పురుగు ఉధృతితో ,మిరప రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని, తెలుగుదేశం పార్టీ బావట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా, లక్ష ఎకరాలకు పైగా రైతులు మిరప పంట సాగు చేస్తున్నారని, ఆయన వివరించారు. కోటి ఆశలతో అప్పులు తెచ్చి, పెట్టుబడులు పెట్టి, పంటలు సాగు చేస్తున్న రైతాంగం తామర పురుగు దెబ్బకు, చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయానికి, నల్ల తామర పురుగు రైతుల పాలిట మహమ్మారిలా మారిందన్నారు. పురుగు ఉధృతి ఉధృతమై పంటలకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. సాగు చేసిన పంటలో 80 శాతం పైగా, తామర పురుగు వ్యాప్తితో దెబ్బతిన్నాయన్నారు. పూత...కాపు దశలో... ఉన్న పంటలపై పురుగు ఉధృతి నేపథ్యంలో, పువ్వులను పీల్చిపిప్పి చేస్తున్నాయన్నారు. దీంతో పంట దిగుబడి వచ్చే అవకాశం కోల్పోయిందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల పంటలు మొక్క దశలోనే, నిలువునా ఎండిపోతున్నాయన్నారు. ఎకరానికి 3,4 క్వింటాళ్లు వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారని పేర్కొన్నారు. పురుగు తీవ్రం కావడంతో, రైతులు పంటలను తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఎకరానికి లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి, పంటలు నిలువునా ఎండి పోవడంతో, అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని పేర్కొన్నారు. నల్ల తామర పురుగు ఉధృతిని, విపత్తుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ. లక్షల పెట్టుబడి పెట్టిన రైతాంగాన్ని ఆదుకునేందుకు, ప్రభుత్వం తక్షణమే ఎకరానికి రూ.50 వేల అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నల్ల తామర పురుగు ఉధృతితో , దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలన్నారు. పురుగు ఉధృతిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతాంగం ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా, సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందించాలన్నారు. వరుస విపత్తులు అకాల వర్షాలతో , వైరస్ లతో ఇబ్బందులు పడుతున్న రైతులను, చేయూత నిచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత, ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికే వరుస తుఫాను ప్రభావం, అకాల వర్షాలతో, పంటలు సర్వస్వం కోల్పోయిన రైతాంగాన్ని ,తామర పురుగు ఉధృతి మరింత ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, కష్టకాలంలో ఉన్న అన్నదాతలను, అన్నివిధాలుగా ఆదుకోవాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందించిన ఉద్యోగులు



నరసాపురం, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏపీ ఉద్యోగుల జేఏసీ అమరావతి ఐక్యవేదిక ఉద్యమం పిలుపుమేరకు సోమవారం ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నర్సాపూర్ తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుచేయాలని, పెండింగ్ డిఎ బకాయిలను చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైజ్ చేయడం వంటి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డి శేషు ప్రసాద్, సెక్రెటరీ ఎం రామసుబ్బారావు, ట్రెజరర్ బి వి సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు వైద్య ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని సబ్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ కు వినతిపత్రం అందజేశారు.

## కౌలు రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలి



నరసాపురం, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :తేమ శాతంతో సంబందం లేకుండా ధాన్యం కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని కౌలురైతులసంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విజ్ఞప్తి చేసారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులందరికి పంట నష్టపరిహారం అందేలా తగుచర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధర అందేలా చూడాలని, పంట నమోదైన కౌలు రైతులందరికి కౌలు కార్డుతో సంబంధం లేకుండా పంట రుణాలివ్వాలని, కులాలతో సంబందం లేకుండా రైతుభరోసా అందించాలని పంటనమోదు వివరాలు గ్రామ సచివాలయాల్లో ఉంచాలని తధితర డిమాండ్లతో రైతు, కౌలు రైతుల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనల్లో బాగంగా సోమవారం నరసాపురం తహాశీల్దార్ నాగార్జునరెడ్డి కు వినతిపత్రం అందచేసామని రామాంజనేయులు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పిల్లి కామేశ్వరావు, గుత్తుల శ్రీరామమూర్తి, గుబ్బల మునేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కట్టలేరు లో పడి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



వీరులపాడు డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:వీరు లపాడు మండలంలోని నందలూరు గ్రామంలో కట్టలే రు లో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి గల్లంతైన జూపూడి వెంకటేశ్వర రావు మృతదేహం సోమవారం మధ్యాహ్నం గండేపల్లి వాగు సమీపంలో లభ్యమైంది ,మృతదేహం ఆచూకీ తెలిసిన వెంటనే శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు జూ పూడి వెంకటేశ్వర రావు భౌతిక కాయానికి నివాళుల ర్పించి ,కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చె ప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కట్ట లేరు లో వ్యక్తి గల్లంతైన సమాచారం రాగానే అధికా రులను అప్రమత్తం చేసి ,ఎన్డీ ఆర్ ఎఫ్ ను సిబ్బందిని రప్పించి గాలింపు చర్యలు చేపట్టామని ,గల్లంతైన వ్య క్తి మృతి చెందటం బాధ కలిగించిందని, బాధిత కు టుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికా రులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## అసెంబ్లీలో చేనేతల గొంతుక వినిపించాలనే బొమ్మన కలలు సాకారం చేస్తాం

### దేవాంగ కార్పొరేషన్ చైర్మన్.బీరక సురేంద్ర



చీరాల(ఒంగోలు) : అసెంబ్లీలో చేనేతల గొంతుక వినిపించాలనే బొమ్మన కలలు సాకారం చేస్తామని, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్.బీరక సురేంద్ర న్నారు.చీరాల మండలం దేవాంగపురిలోని, శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి ఆఫీసులో, దేవాంగ జాతి మహానుభావులైన మద్రాసు మొదటి మేయర్ సర్ పిట్టి.త్యాగరాయ శెట్టి,వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకులు బొమ్మన రామచంద్ర రావు,బండ్ల బాపయ్య విద్యాసంస్థల స్థాపకులు బండ్ల బాపయ్య శెట్టి లాంటి స్ఫూర్తిప్రధాతలకు, నివాళులు అర్పించారు. దేవాంగ కార్పొరేషన్ చైర్మన్, శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బీరక సురేంద్ర మాట్లాడుతూ, బ్రిటిష్ వారి కాలంలోనే దేవాంగ జాతి గర్వించేలా,మద్రాసు మొదటి మేయర్ గా పనిచేసిన త్యాగరాయ శెట్టి స్ఫూర్తితో, జాతి అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకులు బొమ్మన రామచంద్రరావు,రాష్టం మొత్తం పర్యటించి, అసెంబ్లీలో చేనేతల గొంతుక వినిపించాలని, అదే కోవలో చేనేతలు ఎక్కువగా ఉన్న చీరాలలో, చేనేత ఎమ్మెల్యే కావాలని 1989,1994 లో మాచర్ల మోహనరావు ని కలసి, ఎమ్మెల్యే గా పోటీ చేయాలని,చేనేతల గొంతుక అసెంబ్లీలో వినిపించాలని కోరడం జరిగింది. మోహనరావు సుముఖత చూపించక పోవడంతో అది ఇప్పటికి కలగానే మిగిలింది, అందరం కలిసి కృషి చేసి బొమ్మన కన్న కలలను సాకారం చేసినప్పుడు, వారికి నిజమైన నివాళి అని అన్నారు. వేటపాలెం పరిసర ప్రాంతాలలో, విద్య వ్యాప్తికి మూలకారణం అయిన బండ్ల బాపయ్య శెట్టి స్ఫూర్తితో, దేవాంగ జాతి అన్ని రంగాలలో, తమదైన ప్రత్యేక గుర్తింపు సాధించాలని అన్నారు.సమితి అధ్యక్షులు మాట్లాడుతూ, దేవాంగ జాతిలోని మహానుభావులని ఆదర్శంగా తీసుకొని, దేవాంగ జాతి సమాజంలో విద్యాపరంగా,రాజకీయ పరంగా అభివృద్ధి చెందడానికి, అందరం కలిసి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బీరక పరమేశ్వరరావు, బుద్ధి మోహనరావు, గుళ్లపల్లి షణ్ముఖరావు, బండ్ల శరత్ బాబు, నాసిక జగదీష్, కోసనం నాగమాంబ, గౌరబత్తుని రాజశేఖర్, గుత్తి సుధాకర్ మరియు దేవాంగ పెద్దలు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను తొలగించాలి



కంచికచర్ల డిసెంబర్ 13(ప్రజాపాలన ప్రతినిధి) స్థానిక హనుమను పేట నందు గల మినరల్ వాటర్ ప్లాం ట్ల ను తక్షణమే తొలగించాలని ఎవర్మాంల్వ్ కిసోమవారం వినతి పత్రం అందజేసిన పేట వాసులు వివరాల్లోకి వె ళితే స్థానిక. హనుమాన్ పేట నందు ఇళ్ల మధ్యలో వా టర్ ప్లాంట్లు ఎక్కువగా నిర్మించడం వల్ల నీళ్ల కొరత ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ వాటర్ ప్లాంట్లు వల్ల బా విలో నీళ్ళు ఇంకి పోవడం బోర్లలో నీళ్లు రాక పోవడం తో వేసవికాలంలో నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదు ర్కోవాల్సి వస్తుందని సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ పై చర్యలు తీసుకొని నీటి కొరత లే కుండా కృ షి చేయాలని కోరుతున్నారు.

## పట్టణంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




నందిగామ డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర జె ఏ సి పిలుపుమేరకు ఈరోజు ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్టు విశ్రాంత ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప ట్టణం లో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈసంద ర్భం గా ఎన్జీఓ అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ, ఒకటి కా దు ,రెండు కాదు నలబై నెలలనుండి పి ఆర్ సి ఇవ్వ కుండా ప్రభుత్వం దోబూచులాడుతుందని,పిఆర్సీ కో సం 13 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూ స్తున్నారని, ఇప్పటివరకు రావలసిన 7విడతల డి ఏ లనుకూడాప్రభుత్వంప్రకటించకపోవడం,పట్టించుకోకపోవడం వలన, అంతే కాకుండా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ,సిపిఎస్ రద్దు అంశం మీద వారంలో ని ర్ణయం తీసుకుంటానని చెప్పి కమిటీలతో కాలయాప న చేస్తున్నారే తప్పా,సరైన నిర్ణయం ఉద్యోగులపట్ల తీసుకోవడం లేదని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్టీయూ ,పి ఆర్ టి యు ,యూటీఫ్,విశ్రాంత ఉ ద్యోగులైన ,వీసం శ్రీధర్ ఆవుల రాంబాబు పిల్లి జయ రాజ్ గుప్తా,కంచర్ల ప్రసాద్ బతిన కిషోర్ ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## సీఐ కనకారావు ఆధ్వర్యంలో సచివాలయ పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు



నందిగామ డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ కనకారావు ఆధ్వర్యంలోమండల మహిళా సచివాలయ పోలీసులతో సమావేశం ఏర్పా టుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ కనకారా వు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో చెడ్డి గ్యాంగ్ సంచరిస్తూ పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్టు గా తెలియజేశారు కావున ఆయా గ్రామాల్లో దొంగత నాలు దోపిడీలు జరగకుండా ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా పట్టణంలోని దొంగత నాలు జరుగుతున్న నేపథ్యంలో మహిళా సచివాల య పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అనుమానం ఉన్న వ్యక్తులు పై వెంటనే తమకు సమాచారంఅందించాలని గుట్కా మద్యం తదితర ప్రభుత్వ నిషేధిత వా టిపై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారుగ్రామాల ప్రజలు ఊరికి ,సుదూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సం బంధిత పోలీస్టేషన్లలో తెలియపరచి వెళ్లాలని తెలి పారుగ్రామాల్లో ప్రధాన కూడలి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలనితెలిపా రు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సచివాలయ పోలీసులు పాల్గొన్నారు

## గౌతమి విద్యా సంస్థల అధినేత ఎంవీ మాస్టారుకు, ఆమంచి పరామర్శ



చీరాల(ఒంగోలు) : చీరాల లోని గౌతమి విద్యా సంస్థల అధినేత ఎం.వెంకటేశ్వర్లు , ఇటీవల అస్వస్థతకు గురై, బైపాస్ హార్ట్ సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో, చీరాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్, ఆదివారం ఆయనను పరామర్శించారు. 25 వ వార్డులోని ఎంవీ ఇంటికి, స్వయంగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి వెళ్లారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ నాయుడు కూడా ఆమంచి వెంట ఉన్నారు.

## డ్రైయిన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక కొత్త బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న డ్రెయిన్ పనులను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో డ్రెయిన్ల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. వార్డులలో ఎక్కడైనా డ్రెయిన్ల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎప్పటికప్పుడు డ్రెయిన్లలోని సిల్టును తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొత్త బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న ఈ డ్రైన్ వలన మురుగునీరు వేగంగా పెద్ద డ్రైన్లో కలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వీరవాసరం మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, భోగి రెడ్డి హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు సందేశం ఆచరణీయం: శాసనసభ్యురాలు విడదల రజిని




చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)ప్రేమను చేతల్లో చూపడమే క్రిస్మస్ పరామర్ధమని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. స్థానిక 26వ వార్డులోని జేపీఎఫ్ చర్చి లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే విడదల రజిని ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. పాపాల నుంచి మానవులను రక్షించేందుకు ఆ దేవుడు మనిషి రూపంలో భూమిపైకి వచ్చారని తెలిపారు. మనుషులంతా చిన్న పిల్లల్లా స్వచ్ఛంగా ఉండాలని క్రీస్తు సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. దేవుడి ఆశిస్సుల వల్లనే రాజకీయ రంగం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం తమకు దక్కిందని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే విడదల రజినిని జేపీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పలువురు పాస్టర్లకు బహుమతులు అందజేశారు. గుడివాడ నుంచి వచ్చిన దైవజనులు కిరణ్‌పాల్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ క్రీస్తు సందేశాలను సమస్త మానవాళి ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో జేపీఎఫ్ అధ్యక్షుడు పాల్ రాజు, ఉపాధ్యక్షుడు ఎం.మధు, కార్యదర్శి తిమోతి, సంయుక్త కార్యదర్శి బుజ్జి, సభ్యులు పాల్గొన్నారు.

## గీతా జయంతి నాడు శౌర్య సంచలన్

కావలి, డిసెంబర్ 13ప్రజాపాలన ప్రతినిధి :మంగళవారం గీతా జయంతి సందర్భంగా కావలి ప ట్టణంలో శౌర్య సంచలన్ కార్యక్రమం ను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ని భజరంగదళ్ చేపట్టింది. మధ్యాహ్నం మూడు గంటల కు ఉత్తరం పేట రామాలయం నుంచి నిర్వహించే శౌర్య సంచలన్ కార్యక్రమం లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని భజరంగ్ దళ్ శాఖ కావలి జిల్లా కోరుతోంది.



## బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలి: ఎస్.మల్లి

కావలి డిశంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి :సాంఘిక సంక్షేమ కాలేజీ హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా కన్వీనర్ ఎస్ మల్లి తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రోజుకు ఖైదీలకు 200 రూపాయలు ఖర్చు పెడుతుందని, విద్యార్థులకు కేవలం 46 రూపాయలు ఖర్చు పెడుతుందని దీంతో పౌష్టికాహారం ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటినుండి డైట్ చార్జీలు పెంచలేదని ఆరోపించారు. 2018 లో ఉన్న ధరలు ఇప్పటి ధరలో తేడా ఉందని తెలియజేశారు. ప్రభుత్వం ఇకనైనా విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాలని తెలియజేశారు.

## డాక్టర్లని బ్లాక్‌మెయిల్ చేయడం మంచి పద్ధతి కాదు: డాక్టర్ నళిని పద్మా



కావలి డిశంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి : కరోనా కష్ట సమయంలో ప్రాణాలకు తెగించి ప్రాణాలను లెక్క చేయకుండా కావలి డివిజన్‌లోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన కందుకూరి హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ రామస్వామిపై ఒక పత్రిక విలేకరి లక్ష రూపాయిల యాడ్ ఇవ్వాలని ఇవ్వకపోతే మీ హాస్పటల్‌పై దుష్ప్రచారమైన వార్తలు వ్రాస్తామని బ్లాక్ మెయిల్ చేయడం మంచి పద్ధతి కాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ నళిని పద్మా తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కావలి పట్టణంలో కొంతమంది విలేకరులు ఈమధ్య కాలంలో యాడ్‌లు కావాలని తమ దగ్గరికి వస్తున్నారని రావడంలో తప్పులేదని అవకాశం ఉంటే తక్కువ అమౌంట్‌లో సహజంగా యాడ్‌లు అవకాశం ఉన్నంత వరకు ఇస్తున్నామని తెలిపారు. పెద్ద మొత్తాలలో యాడ్‌లు కావాలని కొంతమంది డిమాండ్ చేయడం ఇవ్వకపోతే హాస్పటల్‌పై బురద చల్లే విధంగా దుష్ప్రచారమైన వార్తలు రాయడం చాలా బాధాకరమైన విషయమని ఆమె అసంతృప్తి వ్యక్తం చేసారు. పత్రిక విలేకరులు తమని అవమానించకుండా సహృదయంతో బలవంతం చేయకుండా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆనంద్, డాక్టర్ రామస్వామి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్లు పాల్గొన్నారు.

## సచివాలయాలు తనిఖీలు నిర్వహించిన ఆర్డిఓ ,తహసీల్దార్



కావలి డిశంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని అన్నగారిపాలెం, గౌరవరం సచివాలయాలను కావలి ఆర్‌డిఓ శీనానాయక్, కావలి తహశీల్దార్ మాధవరెడ్డి సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. జగనన్న ఓటిఎస్ విధానాన్ని పక్కాగా సచివాలయ అధికారులు, వాలంటీర్లు ప్రజలకు అవగాహన కలిగించి రిజిస్ట్రేషన్‌లు చేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ రగ్భి పోటిల్లో పెద్ద అవుటపల్లి జిల్లా పరిషత్తు హైస్కూలు జట్టు విజయకేతనం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి, డిసెంబర్ 13:కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానికొండ జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సోమవారం జరిగిన సబ్ జూనియర్ బాలికల జిల్లా స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ జట్టు ప్రథమ స్థానం సాధించి విన్న ర్స్ గా నిలిచింది. ఫైనల్స్ పోటీలో పెద్దఅవుటపల్లి జట్టు విజయవాడ ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ జట్టు పై 10-5 స్కోర్ తో గెలుపొందింది.ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ ద్వితీయ స్థానం సాధించి రన్నర్స్ గా నిలిచింది. తృతీయ స్థానానికి జరిగిన పోటీలో మానికొండ జిల్లా పరిషత్తు హైస్కూల్ జట్టు 15-10స్కోర్ తో గొల్లనపల్లి లైట్ హై స్కూల్ జట్టు పై గెలుపొందింది.ఈ పోటీల్లో 14జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో విజేతలకు ట్రోఫీ, పతకాలు సర్టిఫికెట్స్ ను అందజేశారు ,ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీమతి ఎన్ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జి.పద్మ వాణి, వ్యాయమ ఉపాధ్యాయులు జి. హరినారాయణ,ఎస్.వెంకటేశ్వరరావు,ఎస్.లక్ష్మి, ఎం.వి.సత్యప్రసాద్, జి,రాంబాబు, పి.రంగనాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన జనసేన పార్టీ జిల్లా తోట రాజా రమేష్



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, తోట రాజా రమేష్ మాట్లాడుతూ నిన్న మంగళగిరి పార్టీ కార్యాలయంలో విశాఖ ఉక్కు కార్మికులకు సంఘీభావంగా పవన్ కళ్యాణ్ నిరాహార దీక్ష చేయడం జరిగిందని, అనంతరం ప్రభుత్వంపై కొన్ని విమర్శలు చేయడం జరిగిందని వాటికి బదులు ఇస్తూ సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై, వారి కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక హెూదా కోసం ఢిల్లీలో దొంగ దీక్షలు చేసి, వారి ఎంపీలు చేత రాజీనామా చేయించిన వైయస్సార్ సిపి పార్టీ, మాకు అధికారం ఇవ్వండి 25 కు25 ఎంపీలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు ప్రత్యేక హెూదా తేలకపోతున్నారో చెప్పాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వివిధ కార్మిక సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి ఎందుకు తీసుకొని పోవడం లేదో చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కష్టాల్లో, బాధల్లో వారికి యంత్రం తోడుగా ఉన్నటువంటి పార్టీ జనసేన పార్టీ, జనసేన కార్యకర్తలు అని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ సొంత డబ్బులు వెచ్చించి నిత్యావసర సరుకులు, కూరగాయలు, మాస్కులు, శానిటైజర్ లు, ఆక్సిజన్ సిలిండర్ లు పంచారని, నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వారికి తోడుగా నిలిచారని అన్నారు. దామోదర సంజీవయ్య గారి స్మారక చిహ్నానికి తన సొంత డబ్బు కోటి రూపాయలు వెచ్చించి నిర్మిస్తుంటే ఇన్నాళ్లు రాజకీయాలలో, అధికారంలో ఉన్నమీరు ఏం చేస్తున్నారని అన్నారు. తన సొంత నియోజకవర్గంలో ఒక్కఅభివృద్ధి కార్యక్రమం జరిగిందా అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధాని కొనసాగిస్తామని చెప్పి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రోజులు అని చెప్పి, రాజధానికి భూములు ఇచ్చిన రైతులను రోడ్డు మీద వేసిన సైకోలు మీరు కాదా అని అన్నారు. రానున్న కాలంలో సత్తెనపల్లి నియోజకవర్గం లో ప్రజలు , జనసేన పార్టీ కార్యకర్తలు అంబటికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాసంయుక్త కార్యదర్శి సుభాని, అచ్చు కోలా బ్రహ్మ స్వాములు, ఖాదర్ భాషా, యోబు, అమరేశ్వరి, సాయి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలుగూరి రాధాకృష్ణమూర్తి



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)ఐక్య ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం చిలకలూరిపేట ఏఐటీయూసీ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు అధ్యక్షత వహించారు. ముందుగా ఢిల్లీ రైతు పోరాటంలో అమరులైన రైతులు, ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన జావాన్లు, వివిధ కార్మిక సంఘాల్లో పనిచేస్తూ అమరులైన కార్మికులకు సభ సంతాపం ప్రకటించింది. సీపీఐ సీనియర్ నాయకుడు, ఇటీవల మృతి చెందిన సీపీఐ ఏరియా కార్యదర్శి సీఆర్ మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో పాల్గొన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఏఐటీయూసీ ఏర్పాడి శతాబ్దం దాటిందని, కార్మిక, ఉద్యోగ, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారంలో సంఘం ముందంజలో ఉందన్నారు. మహాసభలు ఏర్పాటు చేసుకొని కార్మికల ఐక్యత, వారి సమస్యల పరిష్కరానికి కార్యచరణ రూపొందించుకోవటం జరుగుతుందన్నారు. కార్మిక నిర్బంధ వైఖరికి నిరసనగా, ఎన్నోపోరాటాలతో సాధించుకున్న చట్టాల పరిరక్షణకు ఏఐటీయూసీ నాయకత్వంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పోరేట్లకు అప్పగిస్తుందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 23,24 తేదీలలో దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికార వైఎస్సార్ సీపీ, ప్రతి పక్ష టీడీపీ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి దాసోహం అంటున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు సాధించుకున్న సంక్షేమ బోర్డును లేకుండా చేయాలని నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ బోర్డు పరిధిలో సుమారు రెండు లక్షల కార్మికుల దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మిక లోకం ఐక్యంగా ఉండి ప్రతి కార్మికుడికి భరోసా కల్పించాలని పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ దేశంలోనే ముందంజలో ఉన్న కార్మిక సంఘం ఏఐటీయూసీఅని, దీన్ని బలోపేతం చేయటానికి నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తుబాటి సుభాని, కాసా సాంబయ్య, మున్సిపల్ వర్కర్స్ నాయకులు యోగయ్య, మోటార్ వైడింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాజి, సుభాని, ఆర్పీలసంఘం నాయకులు నీరజ, వీధి విక్రయదారుల సంఘం నాయకులు నాయుడు శివతో పాటు ఎంప్లాయీస్ యూనియన్ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఎంపిక ఈ సందర్భంగా చిలకలూరిపేట ఏరియా నూతన కమిటి ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా సీపీఐ ఏరియా కమిటీ కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ అధ్యక్ష , కార్యదర్శులుగా పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఉపాధ్యక్షులుగా చెరుకుపల్లి నరసింహాభారతి, సహాయ కార్యదర్శిగా షేక్ బాజీ, కోశాధికారిగా షేక్ సుభానిని ఎన్నుకున్నారు.

## ఆక్వా రైతుల అభివృద్ధికి ప్రత్యేక ల్యాబ్‌లు



భీమవరం, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆక్వా రైతుల అభివృద్ధికి ప్రత్యేక ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపెడా అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎంపెడా కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని దీనికి ఈనెల 29వ తేదీన శంకుస్థాపన చేయనున్నామని ఈకార్యక్రమానికి పశుసంవర్ధక, మత్స్య, డెయిరీ శాఖల మంత్రి సిదిరి అప్పలరాజు హాజరవుతున్నారని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం లోని ఒక ఫ్లోర్ లో క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్, ఎలిసా ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా నేడు రొయ్యల సాగుచేస్తున్న రైతులకు నష్టాలు ఎక్కువగా వస్తున్నాయని సీడ్ కొనుగోలు చేసే సమయంలో రైతులు ల్యాబ్ లో సీడ్ ను పరీక్షించుకొని నాణ్యతను తెలుసుకొని కొనుగోలు చేస్తే రైతులకు నష్టాలు ఉండవని ఆయన అన్నారు. ఎక్కువ శాతం మంది రైతులు సీడును ల్యాబ్ లో పరీక్షించకుండానే చెరువులలో వేస్తున్నారని అన్నారు. ఎంపెడా కార్యాలయం నిర్మాణం జరిగిన తర్వాత రైతులకు సీడ్ మరియు ఫీడ్ విషయంలో అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ తీర్మానాన్ని ఏడుకొండలు ఎంపెడా జాయింట్ డైరెక్టర్ ఏ. జయబాల్, డిడి కే.శివరాజన్, డిడివి ఐ.అక్కమ్, ఏడి డాక్టర్ కే గోపాల్ ఆనంద్ లు పాల్గొన్నారు.

## మద్దిబోయిన వీర రఘు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు



కావలి, డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి :బోగోలు మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు తల్లి నాగమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు పరామర్శించారు. అలాగే బ్రైట్ మేనేజ్మెంట్ గ్రూప్ డైరెక్టర్ మద్దిబోయిన శేషాద్రి యాదవ్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెంది ఉండగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బి.ఎం.ఆర్ వెంట దేవరలసురేష్ యాదవ్ , సత్యాలు, సీనయ్య , జడ్పీటీసి కీర్తన, స్థానిక నేతలు పెంచలయ్య, రమణయ్య, రాజశేఖర్, యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.



## వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ

గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 13: గన్నవరం మండలంలోని కేసరపల్లి గ్రామ వాస్తవ్యులు గండికోట లోకేశ్వరరావు గారి కుమారుడు,కుమార్తె చిరంజీవి.పృథ్వీరాజ్ మరియు చిరంజీవి శిరీషలకు జరిగిన నూతన వస్త్రబహుకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గన్నవరం శాసనసభ్యులు శ్రీ.వల్లభనేని వంశీ గారు...

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ శీలం రంగారావు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 13: విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సర్పంచ్ శీలం రంగారావు పంచాయితీ సిబ్బంది తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడమానూరు గ్రామాన్ని మోడల్ విలేజ్ గా మార్చాలనేదే తన ధ్యేయం అని అన్నారు.సోమవారం ఉదయాన్నే సిబ్బంది తో కలిసి ప్రతి వీధి లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు.ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ గారి దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు.అంతేగాక గ్రామంలో గ్రామస్తులకు డ్రైనేజీ రోడ్డు మీదకు రాకుండా ఎవరి ఇంటి ముందు వాళ్ళు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.గ్రామ అభివృద్ధి అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ గ్రామం లో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వయంగా తానే దగ్గర ఉండి డ్రైనేజీ సమస్య తలెత్తకూడదని పంచాయితి సిబ్బంది తో పనులు చేయిస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నారు.

# తెలంగాణలో మాస్క్ పెనాల్టీలు 31 కోట్లు..!



హైదరాబాద్,డిసెంబర్13 (ప్రజా పాలన (ప్రతినిధి) :మాస్క్ ధరించని నిర్లక్ష్యం ఖరీదు 31 కోట్లు..యస్ మీరు వింటున్నది నిజం.. ఏడాది వ్యవధిలో మాస్క్ దరించని వారికి ప్రభుత్వం విధించిన జరిమానా ఇది.. పది రూపాయల మాస్క్ తో ముక్కు? మూతి మూను కోవడానికి నిర్లక్ష్యం వహించిన వారు వెయ్యి రూపాయల చొప్పున చేతి చమురు వదిలించుకున్నారు.మల్లి తర్డ్ వేవ్ తప్పదని.. కొత్త వేరియంట్ రూపంలో ఒమిక్రాన్ ముప్పు ముంచు కొస్తుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మాస్క్ రూల్ మాస్ట్ గా మారింది.. మరోసారి జరిమానాలు చర్చనీయాంశంగా మారాయి.. కొవిడ్ మహమ్మారి మూడో ముప్పు, దానికి తోడు కొత్త వేరియంట్ ఒమిక్రాన్ విజృంభిస్తున్న తరుణంలో కట్టడి చర్యలకు మరోసారి ప్రభుత్వం ఉపక్రమించింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలనే నిబంధనను విధించింది. మాస్క్ లేకుండా విచ్చలవిడిగా తిరిగే వారికి రూ.వెయ్యి జరిమానా విధించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని పోలీసు సిబ్బంది ప్రతిరోజూ తనిఖీలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇళ్ల నుంచి బయటకు వస్తే మాస్క్ ధరించి రావాలని సూచిస్తున్నారు. అయినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మాస్క్ ధరించకుండా రోడ్లపైకి వస్తున్న వారికి పోలీసులు జరిమానా విధిస్తున్నారు. వాహనదారులు, ప్రజలకు మాస్క్‌పై అవగాహన కల్పిస్తున్నారు.2020 సంవత్సరంలో మార్చి నెలలో దేశవ్యాప్తంగా మొదటి దఫా కరోనావ్యాప్తి మొదలైంది.. కరోనా నుండి స్వీయ రక్షణ పొందాలంటే మాస్క్ తప్పనిసరని వైద్యులు హెచ్చరించారు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే సూచించింది. మొదటిదశ కరోనా వ్యాప్తి కాస్త తగ్గుముఖం పట్టడంతో చాలామంది మాస్కులు తీసేశారు.. దాని పర్యావసానమే రెండవదశలో ఊహించని ప్రాణనష్టం? వందలాది మంది పిట్టల్లా రాలి పోయారు..అందులో సాధారణ ప్రజలతో పాటు ప్రముఖులు కూడా ఉన్నారు.. ఈ నేపథ్యంలో మాస్క్ రూల్ మరింత కఠినంగా అమలులోకి వచ్చింది.. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్-2005 ప్రకారం మాస్క్ దరించని వారికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు.. ఒక్క వరంగల్ జిల్లాలోనే ఇలా ఏడాది వ్యవదిలో మాస్క్ నిబంధనలు ఉల్లంఘించిన 3,26,858 మందికి జరిమానాలు విధించారు.. వీరంతా 31 కోట్ల రూపాయలు జరిమానా రూపంలో చెల్లించారని పోలీస్ క్రైమ్ రికార్డ్స్ చెబుతున్నాయి..మరోవైపు, కోవిడ్ వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత మరింత నిర్లక్ష్యం పెరిగింది.. చాలామంది మాస్క్ లు తీసేశారు.. కనీసం గుంపులుగా ఉన్న చోట, రాజకీయ సమావేశాలు, శుభకార్యాలు, పబ్లిక్ ప్లేస్, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో కూడా మాస్క్ దరించడం లేదు. పది రూపాయలు పెట్టి మూతికి మాస్క్ పెట్టుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్న వారు వెయ్యి రూపాయల జరిమానా చెల్లించి జేబులు కాళీ చేసుకుంటున్నారు.. మళ్ళీ థర్డ్ వేవ్ తప్పదని.. ఒమిక్రాన్ వేరియంట్ ముప్పు ముంచుకొస్తుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ లో పోలీసులు మాస్క్ రూల్స్ మస్ట్ చేశారు.. ఎవరికి వారు మాస్క్ ధరించి స్వీయ రక్షణ పొందాలని సూచిస్తున్న పోలీసులు మాస్క్ దరించని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ చిన్న నిర్లక్ష్యం ఖరీదు ఎంతటి బారీ మూల్యంగా మారిందో చూశారు కదా? మాస్క్ నిర్లక్ష్యం ఖరీదు పెరిగి పెద్దదై కోట్ల రూపాయల జరిమానాగా మారగా? ఇదే నిర్లక్ష్యం కొందరి ప్రాణాలు మింగేసింది? ఇక థర్డ్ వేవ్ ముందుంది.. సో బీ కేర్ ఫుల్?



## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు సోమవారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, వాంబే కాలనీ మాతృదేవో సంస్థ వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా 100మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాత ఈ.ఎన్.టి డాక్టర్ రాచాబత్తుని నవీన్ చేతుల మీదుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు, పుప్పాల సాంబశివరావు, అయ్యాల సతీష్, దత్తిజ్యోతి, గద్దల ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఎముకల సాంద్రత శిబిరం



పొన్నూరు, డిసెంబర్13 (ప్రజా పాలన ప్రతినిధి) :ఇన్నర్ వీల్ క్లబ్ పొన్నూరు, కృష్ణ నర్సింగ్ హెూమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ నర్సింగ్ హెూమ్ ఆవరణలో ఉచిత ఎముకల సాంద్రత శిబిరము సోమవారం జరిగింది. ఈ శిబిరము నందు 45 సంవత్సరాలు పైబడిన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి, మెనోపాజ్ దగ్గర పడిన వారికి, గర్భసంచి ఆపరేషన్ చేయించుకున్న వారికి, శరీరంలో అన్ని చోట్ల ఎముకల నొప్పులు, తీవ్ర నడుము నడుము నొప్పి, స్టెరాయిడ్ మందులు వాడుతున్న వారికి ఉచితముగా బి డి ఎం స్కాన్ ఎముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు సుమారు 250 మంది పరీక్షలు చేయించుకుని చికిత్స పొందారు. శిబిరము నందు డాక్టర్ గూడపాటి దినేష్, డాక్టర్ ఎం హిమబిందు, వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి విజయ లక్ష్మి, బి రవి కుమారి, ఇన్నర్ వీల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆడపిల్ల వివాహానికి చేయూత



పొన్నూరు, డిసెంబర్ 13(ప్రజా పాలన ప్రతినిధి) పేద ఆడపిల్ల వివాహానికి చేయూత అందించి ఆదర్శంగా నిలిచారు ఎస్ ఎస్ ఫుట్ వేర్ ,మాము యూత్ వారు.పట్టణానికి చెందిన షేక్ ఫజల్ సయ్యద్ సలీం ఆర్థిక సాయంతో ఎం ఎం యూత్ ప్రారంభకులు మాము సౌజన్యంతో రెండు బీరువాలు అందించారు.. షేక్ భాషీద్,కుమార్తె, షేక్ కరిమున్ కుమార్తె వివాహాలకు లాంఛనంగా బీరువాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం యూత్, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు పాల్గొన్నారు.

## చెడ్డీగ్యాంగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నరసాపురం డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, నరసాపురం డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి ఆదేశాలమేరకు పట్టణ సీఐ శ్రీనివాసయాదవ్ అధ్వర్యంలో టౌన్ ఎస్.ఐ సుధాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని అపార్ట్మెంట్ నివాసితులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో అపార్ట్మెంట్లలో నివాసాలలో చెడ్డిగ్యాంగ్ చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో అనుమానిత నేరస్తులయొక్క ఫోటోలను అపార్ట్మెంట్ వాసులకు చూపించి దొంగతనాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ అపార్ట్మెంట్ల పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని అపార్ట్మెంట్లలోకి ఎవరైనా అపరిచితులు ప్రవేశిస్తే డయల్ 100 కు గాని, పట్టణ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440796616 లేదా 9440796617 కు సమాచారం అందించాలని పట్టణ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ముందుగా పోలీస్ సిబ్బందికి సమాచారం అందించినచో లాక్డ్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా వారి నివాసానికి నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## అమెజాన్ పే స్మార్ట్ స్టోర్స్ ప్రోగ్రామ్ విస్తరణ

బెంగళూరు,ప్రజాపాలన ప్రతినిధి : అమెజాన్ పే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 12 ముఖ్య నగరాల్లో ఆఫ్‌లైన్ ఎలక్ట్రానిక్ రిటైలర్ల భాగస్వామ్యంతో తమ "స్మార్ట్ స్టోర్స్" ప్రోగ్రామ్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలోని 1500 పైగా ఎలక్ట్రానిక్స్ స్టోర్లకు ఈ విస్తరణ, స్మార్ట్ స్టోర్స్ అనుభవాన్ని తెస్తుంది. వినియోగదారులు అమెజాన్ యాప్‌ని ఉపయోగించి స్మార్ట్ స్టోర్ యొక్క క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయవచ్చు. ఇంకా బజాజ్ ఎలక్ట్రానిక్స్, బిగ్ సి, హ్యాపీ మొబైల్స్, బిన్యా, సోనోవిజన్, పై ఇంటర్నేషనల్, సెలెక్ట్ మొబైల్స్, లాట్ మొబైల్స్, టచ్ మొబైల్స్ వంటి ఆఫ్‌లైన్ ఎలక్ట్రానిక్ రిటైలర్లలో ఇంకా ఇతర దుకాణాలలో వేలాది ఉత్పత్తులను కనుగొనవచ్చని అమెజాన్ పే సీఈఓ అండ్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర నెరూర్కర్ తెలిపారు.

# మహబూబ్ నగర్ లో నేతల కుమ్ములాటలు

పాలమూరు,డిసెంబర్13 (ప్రజా పాలన (ప్రతినిధి) : :వార్దిదరూ అధికారపార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే. కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీని ముందుకు నడపాల్సిన ఆనేతల మద్య కుమ్ములాటలు సాగుతున్నా యి.సొంత పార్టీ నేతల కుమ్ములా టలు నియోజకవర్గంలో మరో పార్టీకి అవకాశం ఇచ్చేలా ఉన్నా యంట. ఇక నేతల తీరుతో విసిగి పోతున్న క్రిందిస్థాయి నేతలు, కార్యకర్తలు ప్రత్యామ్నాయాలను చూసుకుంటున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని గులాబీ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత కుమ్ములాటలుఆ పార్టీ అదిష్టానానికి తల నొప్పిగా మారాయి. నియోజకవర్గాల్లోని నేతలు గ్రూపులుగా విడిపోయి? ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వర్సెస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మద్య వర్గపోరు నడుస్తోంది. టీఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచే కొనసాగుతూ వస్తున్న అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు పీక్స్ కి చేరాయి.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మద్య ఉన్న గొడవలతో నియోజకవర్గంలోని క్యాడర్ రెండుగా చీలింది. నియోజకవర్గంపై పూర్తి స్థాయి పట్టు కోసం పావులు కదుపుతున్న ఈ నేతలిద్దరు వేదికలు పంచుకుంటూనే, వెనక గోతులు తవ్వుకుంటున్నారు. నేడో రేపో అసెంబ్లీ ఎన్నికలన్నట్లు తమ బలం పెంచుకునేందుకు రాజకీయాలు నడుపుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఎమ్మెల్సి కసిరెడ్డికి నిరాశే మిగిలింది. జైపాల్ యాదవ్ కు అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్సిగా కొనసాగుతూ నియోజకవర్గంలో చాపకింద నీరులా తన అనుచర గణాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కల్వకుర్తిలోని జడ్పీటీసిలు, ఎంపీపిలు, ఎంపిటీసిలు, సర్పంచులు సైతం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాలుగా వీడిపోయి కార్యక్రమాలు జరుపుకుంటున్నారు. పార్టీలో అసలు ఉద్యమకారులు పక్కకు పోయారు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు తమ ప్రాబల్యాన్ని చూపించు కోవాలని పరితపిస్తున్నారని కల్వకుర్తి రాజకీయ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఆ మద్య ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రైతుబందుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కాని సమావేశం విషయాన్ని తనకు ఇవ్వలేదని ఎంపీపీ అనిత రాథోడ్ అసంతప్తి వ్యక్తం చేసింది. తనకు తెలియకుండా తన చాంబర్‌లో సమావేశం ఎలా నిర్వహిస్తారని ఎమ్మెల్యేతో వాగ్వివాదానికి దిగింది. ఇలా వర్గాలుగా స్థానిక ప్రజాప్రతినిధులు విడిపోవడంతో పార్టీ క్యాడర్‌లో గందరగోళం నెలకొంది. తాజాగా కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ నిర్వహించిన భారత్ బంద్‌లో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు వేర్వేరుగా మొదట బంద్‌లో పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమనగల్లులో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.దీంతో ఇరువర్గాల మద్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఇక్కడ అవకాశం కోసం ఎదురు చూస్తున్న బీజేపీ ఇద్దరిలో ఎవరో ఒకరు తామ పార్టీలోకి రాకపోతారా..ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసిరాకపోతుందా అని లెక్కలేస్తున్నారు.

# కమలంలో కోదరండరాం పార్టీ విలీనం..?



వరంగల్, డిసెంబర్ 13, :భారతీయ జనతా పార్టీ? తెలంగాణ రాష్ట్రంలో చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఢీకొట్టేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు చేస్తుంది బీజేపీ. ఈ నేపథ్యంలో? తెలంగాణ ఉద్యమ కారులను.. పార్టీ లో చేర్చుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇందులో భాగంగానే.. ఇప్పటికే మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను బీజేపీలోకి ఆహ్వానించగా? ఇటీవలే.. విఠల్ కు కండువా కప్పింది.అటు.. కేసీఆర్ పై వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న ను కూడా బీజేపీ లో ఆహ్వానించి? బలంగా తయారువుతోంది. ఇక తాజాగా మరో ఉద్యమ కారుడికి వల వేసింది భారతీయ జనతా పార్టీ. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడివించిన? తెలంగాణ జనసమితి పార్టీ అధినేత, ప్రొఫెసర్ కోదండరాం ను టార్గెట్ చేసింది బీజేపీ పార్టీ. తమ పార్టీలోకి రావాలని? ఆయనను ఆహ్వానించింది బీజేపీ పార్టీ. ఇప్పటికే దీనిపై కోదండరాం తో చర్చలు కూడా జరిగాయట. అన్ని సెట్ అవుతే.. పార్టీనే విలీనం చేసేందుకు కోదండరాం సిద్ధంగా ఉన్నారని సమాచారం అందుతోంది.

మరో వైపు 3 నుంచి 70 కు ఎలా తెలంగాణలో ప్రస్తుతం బీజేపీ బలం కేవలం 3 సీట్లే. అవును పార్టీకి ఉన్నది 3 సీట్లే కానీ?నెక్స్ట్ ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్‌ని మట్టికరిపించి 70 సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని కమలనాథులు చెబుతున్నారు. అంటే 3 సీట్ల నుంచి బీజేపీ సీట్లకు ఎదగగలదా అంటే? ఏమో చెప్పలేం?ఎందుకంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎందుకంటే ఒకప్పుడు బీజేపీ ప్రయాణం రెండు సీట్లతోనే మొదలుపెట్టి..ఇప్పుడు కేంద్రంలో 300 సీట్లపైనే బలంతో అధికారంలో ఉంది.లాగే వెస్ట్ బెంగాల్‌లో బీజేపీకి 10 సీట్లు వచ్చే బలం కూడా లేదు?కానీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో 80 సీట్లపైనే గెలుచుకుని, తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చింది. కాబట్టి రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఇప్పుడు తెలంగాణలో 3 సీట్లే ఉండొచ్చు?కానీ రేపటి రోజున 70 సీట్లు గెలుచుని అధికారంలోకి రావొచ్చు. కాబట్టి రాజకీయాల్లో అంచనాలు మారిపోతాయి.సరే అంచనాలు పక్కనబెడితే..వాస్తవ పరిస్తితులని చూస్తే?బీజేపీకి అంత బలం ఉందా? అంటే ప్రస్తుతానికి లేనట్లే కనిపిస్తోంది. ఎందుకంటే గత ఎన్నికల్లో ఆ పార్టీ 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. కానీ నిదానంగా టీఆర్ఎస్‌పై వ్యతిరేకత, అలాగే బీజేపీలో బలమైన నాయకులు చేరుతూ వస్తుండటంతో పరిస్తితి మారింది. ఉపఎన్నికల్లో టీఆర్ఎస్‌ని ఓడించి బీజేపీ సత్తా చాటింది. కాకపోతే వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలంటే బీజేపీ ఇంకా బలపడాలి.వాస్తవానికి చూసుకుంటే బీజేపీకి మెజారిటీ నియోజకవర్గాల్లో బలం లేదు. కాస్త గట్టిగా కష్టపడితే ఒక 50 నియోజకవర్గాల్లో బలమైన నేతలు, కార్యకర్తలు దొరికే అవకాశం ఉంది. అంటే దాదాపు 70 నియోజకవర్గాల్లో బీజేపీకి బలమైన నాయకులు గానీ, క్యాడర్ గానీ దొరికే అవకాశాలు తక్కువ ఉన్నాయి. అలాగే వేలాది పోలింగ్ బూత్‌లలో బీజేపీకి క్రియాశీల కార్యకర్తలు లేరు. పోనీ మోదీ ఇమేజ్‌తో ముందుకెళ్లాలంటే ఇవేమీ పార్లమెంట్ ఎన్నికలు కాదు?అసెంబ్లీ ఎన్నికలు కాబట్టి..బీజేపీ 70 సీట్లు గెలవాలంటే ఎంత కష్టపడాలి..ఎన్ని అద్భుతాలు జరగాలి అనేది ఊహించుకోవచ్చు.



# ఈ విశ్వసుందరి పంజాబీ సినిమాల్లో నటించింది !




దాదాపు 21 సంవత్సరాల తర్వాత భారత్‌కు విశ్వసుందరి కిరీటాన్ని తీసుకువచ్చింది హర్నాజ్ కౌర్ సంధు. ప్రస్తుతం ఆమెకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ శుభాకాంక్షలు చెబుతున్నారు. అసలు హర్నాజ్ కౌర్ సంధు ఎవరు ? ఆమె గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు.. హర్నాజ్ సంధుకు చిన్నతనం నుంచి మోడలింగ్ అంటే బాగా ఇష్టం. ఆ ఆసక్తి కారణంగానే ఆమె నటిగా మారాలని ఎన్నో కలలు కనేది.అయితే, ఆ కలలను సాకారం చేసుకోవడానికి మోడల్ గా మారారు. మోడల్ గా ఎన్నో వేదికలపై మెరిశారు. ఈ క్రమంలోనే అందాల పోటీల్లో పాల్గొని 'లివా మిస్ దివా యూనివర్స్' కిరీటాన్ని దక్కించుకుని.. విశ్వ సుందరి పోటీల్లోకి అడుగుపెట్టి.. 80 దేశాలకు చెందిన అందగత్తెలను వెనక్కి నెట్టి విశ్వ వేదికపై విజయకేతనం ఎగురవేసింది హర్నాజ్. అన్నట్టు పంజాబీలో తెరకెక్కిన పలు సినిమాల్లో కూడా నటించింది.

# నైజాంలో అఖండ వసూళ్ల ప్రభంజనం !

బాలయ్య బాబు అఖండ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద ఇంకా సాలిడ్ కలెక్షన్స్ వస్తూనే ఉన్నాయి. పక్కా మాస్ ఎంటర్‌టైనర్ గా వచ్చిన ఈ సినిమా నైజాంలో సైతం భారీ వసూళ్లను సాధిస్తోంది. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాని ఎప్పుడు ఆదరిస్తారు. ఇక తమ అభిమాన హీరో సినిమా అయితే, ఇంకా గొప్పగా ఆదరిస్తారు. ప్రస్తుతం బాలయ్య బాబు అఖండ సినిమా విషయంలో ఇదే జరిగింది.ఈ కరోనా కాలంలో కొత్త సినిమాలకు జనం థియేటర్స్ కి వస్తారా అని అనుమాం ఉండేది. కానీ, అఖండ సినిమా కోసం థియేటర్ల దగ్గర ఉత్సాహం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దాంతో అఖండ వసూళ్ల%ౌా% రికార్డులు అంటూ ప్రస్తుతం అభిమానుల్లోనూ, చిత్రపరిశ్రమలోనూ హడావుడి కనిపిస్తుంది.నైజాంలోనూ అఖండ ఘనమైన వసూళ్లను సాధిస్తోంది. నైజాంలో అఖండకు 11%ష్ట% డే షేర్ 90 లక్షలు వచ్చాయి. ఇక మొత్తం 11 రోజులకు గానూ నైజాం అఖండ షేర్ 17.25 కోట్లు. ఈ ఏడాదిలో 11 రోజుల్లో ఈ రేంజ్ లో షేర్ రాబట్టింది ఈ ఒక్క సినిమానే. ఏది ఏమైనా బాలయ్య బాక్సాఫీస్ ను షేక్ చేశాడు.

# మాస్ మహారాజా మాస్ సాంగ్ స్టార్ట్ చేశాడు !




మాస్ మహారాజా రవితేజ రమేష్ వర్మ దర్శకత్వంలో 'ఖిలాడి' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మీనాక్షి చౌదరి, డింపుల్ హయతి నాయికలుగా నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం లోని మాస్ సాంగ్ షూట్ ను చిత్రబృందం ఈ రోజు నుంచి స్టార్ట్ చేసింది. అన్నపూర్ణ స్టూడియోలో ఆర్ట్ డైరెక్టర్ గాంధీ నడికుడికర్ వేసిన సెట్ లో రవితేజ, మీనాక్షి చౌదరిల పై ఈ పాటను షూట్ చేస్తున్నారు.ఇక ఈ పాటకు శేఖర్ మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చుతున్నారు. ఈ నెలాఖరుకు ఈ చిత్రం షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న సినిమాను థియేటర్‌లో రిలీజ్ కాబోతుంది. పెన్ స్టూడియోస్, ఏ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ రెండు భిన్న పాత్రల్లో నటిస్తున్నారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన రెండు పాటలు ఇప్పటికే విడుదలై ప్రేక్షకాదరణ పొందాయి. కోనేరు సత్య నారాయణ ఈ సినిమాకి నిర్మాత.

# శ్యామ్ సింగరాయ్ ట్రైలర్ రిలీజ్కి అంతా సిద్ధం




టాలీవుడ్ లో ఏ స్టార్ ని కదిలించినా వినిపిస్తున్న మాట పాన్ ఇండియా.. ప్రతీ హీరో ఇప్పుడు ఇదే జపం చేస్తున్నారు. ప్రభాస్ నుంచి తేజ సజ్జ వరకు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ బిజీగా వున్నారు. ఈ వరుసలో నేచురల్ స్టార్ నాని కూడా పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు.నాని నటిస్తున్న తాజా చిత్రం శ్యామ్ సింగ రాయ్. నాని నుంచి వస్తున్న తొలి పాన్ ఇండియా స్థాయి మూవీ ఇది. టాక్సీ వాలా ఫేమ్ రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయిన పల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైలీ టాలెంటెడ్ హీరోయిన్స్ సాయి పల్లవి కృతిశెట్టి.. ప్రేమమ్ ఫేమ్ మడోన్నా సెబాస్టియన్ ఇందులో హీరోయిన్ లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన విషయం తెలిసిందే.ఈ మగళవారం అంటే డిసెంబర్ 14న ఈ చిత్ర ట్రైలర్ ని చిత్ర బృందం వరంగల్లో నిర్వహిం టచనున్న రాయల్ ఈవెంట్లో విడుదల చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ సిద్ధం అయ్యాయి. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్లో చిత్ర బృందం అంతా పాల్గొనబోతోంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ లో కోల్ కతా నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని రెండు జన్మల నేపథ్యంలో కథ నడుస్తుందని ఓ పాత్ర కోల్కతాలో దేవదాసీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఫైట్ చేస్తాడని క్లారిటీ వచ్చేసింది.దీంతో ఈ సినిమాపై సహజంగానే అంచనాలు పెరిగిపోయాయి. టీజర్ లోనే కథని కొంత వరకు రివీల్ చేసిన మేకర్స్ ట్రైలర్ లో ఎలాంటి ట్విస్ట్ లని ప్లాన్ చేశారా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.సత్యదేవ్ జంగా కథ అందించిన ఈ చిత్రంలో రాహుల్ రవీంద్రన్ మురళీ శర్మ జిష్షు సేన్ గుప్తా లాలీ సామ్సన్ మనీష్ వాద్వా బారున్ చందా అభినవ్ గోమఠం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్న ఈమూవీ ఈ నెల 24న వరల్డ్ వైడ్గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించాలన్న నేచురల్ స్టార్ నాని కల ఎంత వరకు నెరవేరుతుందో తెలియాలంటే ఈ నెల 24 వరకు వేచి చూడాల్సిందే.

# ప్రభాస్ తర్వాత నాగార్జున..!




టాలీవుడ్ కింగ్ నాగార్జున బిగ్ బాస్ సీజన్ 5 స్టేజ్ మీద గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను ప్రమోట్ చేశారు. ఆది వారం ఎపిసోడ్ లో ఎంపీ సంతోష్ సందడి చేశారు. ఆయన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను గురించి వివరించారు. ఆ సందర్భంగా నాగార్జున స్పందిస్తూ తాను అడవిని దత్తత తీసుకోవచ్చా అంటూ అడిగాడు.ఆ సమయంలో తాను వెయ్యి ఎకరాల అడవిని దత్తత తీసుకుంటాను అంటూ ప్రకటించాడు. ఆ నిర్ణయంతో అంతా కూడా నాగర్జునను అభినందిస్తున్నారు. ఈ సమయంలో అడవుల పెంపకం చాలా అవసరం. గ్లోబల్ వార్మింగ్ తో పాటు ఎన్నో రకాల నష్టాలు కష్టాలు ఉన్న నేపథ్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం మంచిదంటూ ప్రతి ఒక్కరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రెండు మూడు చెట్లు పెట్టడమే చాలా మంచి పని.. అలాంటిది నాగార్జున వెయ్యి ఎకరాల్లో అడవిని దత్తత తీసుకోవడం అంటే మామూలు విషయం కాదు. ఆయన గొప్ప మనసున్న వ్యక్తి అంటూ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటికే అడవిని దత్తత తీసుకున్న విషయం తెల్సిందే.ఎంపీ సంతోష్ ఆధ్వర్యంలో ప్రభాస్ అడవిని దత్తత తీసుకుని ఇప్పటికే ఆ అడవికి కావాల్సిన నిధులను కూడా ఇవ్వడం జరిగిందట. ప్రభాస్ తర్వాత టాలీవుడ్ నుండి నాగార్జున కూడా అడవిని దత్తత తీసుకోవడం మంచి పరిణామం. ముందు ముందు మరింత మంది తెలుగు హీరోలు సెలబ్రెటీలు కూడా ఇలా అడవిని దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలంటూ అభిమానులు కోరుకుంటున్నారు. నాగార్జున బిగ్ బాస్ సీజన్ 5 ను వచ్చే వారంతో ముగించబోతున్నాడు. ఒక వైపు బిగ్ బాస్ చేస్తూనే మరో వైపు నాగార్జున బంగార్రాజు సినిమా చిత్రీకరణ లో పాల్గొంటున్నారు. మరో వైపు ఘోస్ట్ సినిమా లో కూడా నాగార్జున నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమా లు కూడా బ్యాక్ టు బ్యాక్ కొద్ది తేడాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.భారీ అంచనాలున్న కింగ్ నాగార్జున బంగార్రాజు సినిమా ను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయంవై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. నాగ చైతన్య మరియు నాగార్జునలు ఇద్దరు కూడా బంగార్రాజులుగానే కనిపించబోతున్నారు. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి ఈ సినిమా లో కీలక పాత్రలో కనిపించబోతుంది.

# వెంకీ మామ రాయల్ ఎంట్రీ అదిరింది




విక్టరీ వెంకటేష్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కలిసి నటిస్తున్న చిత్రం ఎఫ్ 3. అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ మూవీ ఎఫ్ 2 కు కొనసాగింపుగా రూపొందుతోంది. గత చిత్రానికి మించిన ట్రిపుల్ ఎంటర్టైన్మెంట్ తో బాక్సాఫీన్ వద్ద సందడి చేయనుంది. దీంతో ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ తో పాటు ఇతర భాషలకు చెందిన స్టార్స్ కూడా ఈ మూవీ ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారట. ఈ రోలర్ కోస్టర్ ఫన్ రైడ్ ని ప్రామిసింగ్ చిత్రాల నిర్మాత దిల్ రాజు ఆయన సోదరుడు శిరీష్ తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందుకు సంధించిన ఏర్పాట్లు కూడా చకచకా జరిగిపోతున్నాయి. ఇదిలా వుంటే సోమవారం విక్టరీ వెంకటేష్ వెంకీ మామ బర్త్ డే సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేకంగా ఆయనకు విషేష్ ని అందిజేస్తూ గ్లింప్స్ ని విడుదల చేసింది. అంతే కాకుండా ఓ కొత్త పోస్టర్ని కూడా రిలీజ్ చేశారు. ఈ బర్త్ డే గ్లింప్స్ లో విక్టరీ వెంకటేష్ చార్మినార్ ముందు ప్రత్యేకంగా ఏర్పాటే చేసిన ఎడ్ పై రాయల్ లుక్ లో కనిపిస్తున్న తీరు ప్రేక్షకుల్నిఆకట్టుకుంటోంది.రైట్ హ్యాండ్ లో టూ థైజెండ్ నోట్ని విసనకర్రలా ఊపుకుంటూ రాయల్ లుక్లో యమ దర్జాగా వెంకీ కనిపిస్తున్న తీరు సినిమా కాన్సెప్ట్ ని తెలియజేస్తోంది. చార్మినార్ నావాబ్ లా వెంకీ మేకోవర్ లుక్ కనిపిస్తోంది. వెంకీ క్యారెక్టర్ని పరిచయం చేసే సందర్భంలో వచ్చే పాటకు ముందు లీడ్లా ఈ వీడియో ని చిత్రీకరించనట్టుగా కనిపిస్తోంది. వెంకీ చుట్టు వున్న జనం డిఫరెండ్ కాస్ట్యూమ్స్ ని ధరించి నవాబ్ ముందు ఆడే జనంలా కనిపిస్తున్నారు. దీంతో సినిమా ఓ రేంజ్లో ఆడియన్ని ఎంటర్టైన్ చేయడం గ్యారంటీగా కనిపిస్తోంది.గ్లింప్స్ లో వెంకీ మామ లుక్ కొత్తగా వుండటంతో అంతా ఫన్ ఎఫ్ 2కి మించి వుండేలా కనిపిస్తోందంటున్నారు. ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ సునీల్సొనాల్ చౌహాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్నా మెహ్రీన్ హీరోయిన్లు కనిపించనున్న విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన ఎఫ్ 2 ని మించిన వినోదంతో రూపొందుతున్న ఈ మూవీ ఫిబ్రవరిలో బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్గా సంచనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోందని అప్పుడే ట్రేడ్ వర్గాలు జ్యోష్యం చెబుతుండటం విశేషం.

# ఫిబ్రవరిలో రానున్న 'గుర్తుందా శీతాకాలం' !



టాలీవుడ్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నాగ శేఖర్ తెరకెక్కిస్తున్న సినిమా 'గుర్తుందా శీతాకాలం'. కాగా తాజాగా ఈ సినిమా రిలీజ్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఫిబ్రవరిలో ఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది అని చిత్రబృందం నుంచి అధికారికంగా ఒక పోస్టర్ ను రిలీజ్ చేసింది.ప్రతీ ఒక్కరు తమ జీవితంలో సెటిల్ అయిన తర్వాత కొన్ని విషయాల్ని ఎప్పటికీ మరిచిపోరు. ముఖ్యంగా టీనేజ్, కాలేజ్ ఆ తర్వాత వచ్చే యూత్ లైఫ్‌లో జరిగే సంఘటనలు జీవితాంతం గుర్తుకు వస్తూనే ఉంటాయి. ఇలాంటి ఆహ్లాదకరమైన సంఘటణలు ప్రేక్షకులకి గుర్తు చేసే ఉద్దేశంతో నాగశేఖర్ మూవీస్ బ్యానర్ మీద నాగశేఖర్ భావనరవి, ఎమ్ ఎస్ రెడ్డి, చినబాబు గారు సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా గుర్తుందా శీతాకాలం.సత్యదేవ్, తమన్నాలతో పాటు మేఘా ఆకాష్, కావ్యశెట్టి తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. దాంతో ఈ సినిమాపై ఆసక్తి కూడా బాగానే పెరిగిపోయింది. కన్నడలో విడుదలై సూపర్ హిట్ అయిన లవ్ మాక్ టేల్ ఆధారంగా గుర్తుందా శీతాకాలం చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com